సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 14 డిసెంబర్ 2023 : పేజీలు 10

## జీహెచ్ఎంసీలో ఇంకా

# మొదలు కానీ ప్రజావాణి




- పత్తాలేని ప్రజావాణి కార్యక్రమం
- మేయర్‌కు కుప్పలు తెప్పలుగా ప్రజా ఫిర్యాదులు
- స్వీకరించని జిహెచ్ఎంసి
- వాగ్దానం చేసి అమలు చేయని నగర మేయర్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి జిహెచ్ఎంసిలో ప్రజాసమస్యలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ప్రజలు తమ సమస్యలు, వినతి పత్రాలు పట్టుకుని మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం దక్కడం లేదు. జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మర్చిపోయారు ఇప్పుడు కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలతో ఎట్ట కేలకు ప్రజావాణి కార్యక్రమాన్నిసీఎం క్యాంపు కార్యాలయం తో పాటు అన్ని జిల్లాలలో మళ్లీ పునరుద్ధరించారు. కానీ జిహెచ్ఎంసి పరిధిలోని మునిసిపల్ శాఖల లో ఇంకా నిర్వహించకపోవడం వల్ల ప్రజలు తమ ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు మేయర్ గతంలోనే ప్రజావాణి నిర్వహిస్తామని వాగ్దానం చేసిన కూడా ఇప్పటివరకు అది అమలు కాకపోవడం వల్ల త్వరగా జిహెచ్ఎంసి లో కూడా ప్రజావాణి నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు

# వెంచర్ దందా

- గోధుమకుంటలో యథేచ్ఛగా కొనసాగుతున్న వెంచర్ పనులు
- చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కళ్లు మూసుకుంటున్నారు
- అనధికారంగా వెలుస్తున్న వెంచర్‌పై చర్యలేవి ?



సిటీ క్రైమ్ మేజర్ న్యూస్: కీసర మండలం గోధుమ కుంట గ్రామం లోని సర్వే నెంబర్ 2 లోగల భూమిలో ప్రభుత్వ నియమ నిబం, దనలు తుంగలో తొక్కి వెంచర్ గా మారుస్తూ ప్లాట్లుగా విభజించి లక్షల్లో విక్రయిస్తూ కోట్లు దండుకుంటున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను బేకతార్ చేస్తూ వెంచర్ నిర్వా హకుడు పనులను చకచకా పూర్తిచేసేందుకు ప్రయత్ని స్తున్నాడు. చర్యలు తీసుకోవాల్సిన గోధుమ కుంట గ్రామ సెక్రెటరీ సురేష్ రెడ్డి అట్టి స్థలంలో వెంచర్ పనులు నిలిపివేషమని చాలా సులువుగా తెలిపినప్పటికి వెంచర్ నిర్వాహకుడు తన పనిని యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. ఇకనైనా ఉన్నతాధికారులు దృాఎష్టి సారించి అక్రమ వెంచర్ పై చెర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## సిసి రోడ్ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) :బుధవారం తార్నాక డివిజన్, హనుమాన్ నగర్ లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పరిశీలించారు, అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... అభివృాఎద్ధి పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలని ఆదేశించారు , ప్రభుత్వ అధికారులు జరుగుతున్న పనులను వాటి నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఆదేశించారు, కాలనీ వాసులతో కలిసి అభివృాఎద్ధి పనులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ సీపీగా మహంతి బాధ్యతలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన అవినాష్ మహంతి నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేస్తామన్నారు. అలాగే చట్టబద్ధంగానూ నడుచుకుంటూ తమ వద్ద ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని భద్రత,రక్షణ ఇవ్వడానికి ప్రయత్నం

## డ్రగ్స్ మాఫియాను అరికడతాం..

## విలేకరుల సమావేశంలో సీపీ

చేస్తామన్నారు. బుధవారం విలేఖర్లతో సమావేశంలో మాట్లాడిన ఆయన ఇటీవల అతిపెద్ద సమస్యగా మారిన సైబర్ క్రైమ్స్ పై ప్రత్యేక దృాఎష్టి పెడతామని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణతో కూడిన సేఫ్టీ పాలనను అందించడమే మా ముందున్న లక్ష్యం. సైబరాబాద్ పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. సైబర్ నేరాలు ఎప్పటినుంచో ఇబ్బంది పెడుతున్నాయి వాటిని కంట్రోల్ చేస్తాం. సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి వాటిపై కూడా దృాఎష్టి పెడతాం. శివారు ప్రాంతాల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని కూడా కంట్రోల్ చేయడానికి ఫోకస్ పెడతాం. మూడు కమిషనరేట్ పరిధిలో అందరితో చర్చించి డ్రగ్స్ మాఫియాను అరికడతాం. అన్ని రకాల కేసులను నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తాం. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని వివరించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కరించడానికి కొత్తగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని, రెగ్యులర్ క్రైమ్స్ పై దృాఎష్టి సారిస్తామని వెల్లడించారు. డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా ఉంచడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడినుండి వస్తున్నాయి అన్న అంశాలపై విచారణ చేస్తామన్నారు అవినాష్ మహంతి. 31 డిసెంబర్ రోజున వేడుకలు పోలీస్ నిబంధనలు అనుగుణంగా జరుపుకోవాలని, పబ్బులు ఫామ్ హౌస్ లపై అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెడతామని హెచ్చరించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కీలకమైన సంస్థలు ఉన్నాయని, నిష్పాక్షపాతంగా ప్రజలకు సేవ చేయడంతో పాటు చట్టబద్ధంగా పని చేస్తామన్నారు. తమ వద్ద ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ భద్రత,రక్షణ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామన్నారు.

# ఆగని బిఆర్ఎస్ నాయకుల కబ్జాలు

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**





హయత్ నగర్ మేజర్ న్యూస్;మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని సర్వేనెంబర్ 98, 99, సర్వేనెంబర్ 207 లో ఉన్న హత్తిగూడ ఎఫ్టీఎల్ చెరువు, ప్రభుత్వ స్థలాల కబ్జాకు గురవుతున్నాయని, బిఆర్ఎస్ అధికారం కోల్పోయినా ఆ పార్టీ నాయకుల కబ్జాలు ఆగడం లేదని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ధ్వజమత్తారు. బుధవారం కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి కబ్జాకు గురవుతున్న చెరువును పర్యవేక్షించి, హయత్నగర్ ఎమ్మార్వో బి.సునీత హయత్ నగర్ ఎంఆర్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాల సమయంలో జాతీయ రహదారి వుల్లా రెడ్డి దుకాణం నుండి ఉన్న శివారులో ఉన్న సుమారు 12 కాలనీలో నీట మునగకుండా ఈ చెరువు ఎంతో ఉపయోగపడే విధంగా ఉన్నదని, గ్రౌండ్ వాటర్ లెవెల్స్ కూడా ఎంతో ఉపయోగపడుతుందని, ఆలోచించకుండా కబ్జాదారులు మట్టితో చెరువును పూడ్చేస్తున్నారన్నారు. కార్పొరేటర్ గా గెలుపొందినప్పటి నుండి రెండున్నర సంవత్సరంలో డివిజన్ లో ఉన్న చెరువులు కాపాడేందుకు తనతోపాటు నా కార్యకర్తలు కూడా చెరువులును కాపాడుతున్నారని, వందల లారీలతో మట్టి కుప్పలు పోస్తున్నప్పుడు ఆపి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన కాని కాపాడలేకపోతున్నారని అన్నారు. ఇంతకు ముందున్న ఎమ్మార్వో సంధ్యారాణి మరియు ఆర్డీవో వెంకటచారీ వాళ్ళు ప్రభుత్వ అధికారులు అయ్యుండి ప్రభుత్వ స్థలాలను కాపాడకుండా కబ్జా చేస్తున్న కబ్జాదారుల వద్ద కోట్లు రూపాయలు వసూలు చేసి కబ్జాలను ప్రోత్సహించారని ఆరోపించారు. జీవో నెంబర్ 58, 59 తో ఇచ్చిన పట్టాల స్థలాలను కూడా రీ సర్వే చేయించి వాటిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కూడా కాపాడాలన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వెంటనే హతిగూడ చెరువుకున్న సరిహద్దులను మరయు సర్వేనెంబర్ 207 లో ప్రభుత్వ స్థలం వద్ద ఏర్పాటు చేసి కబ్జాలకు ప్రోత్సహించకుండా చర్యలు చేపట్టాలని, లేనియెడల చెరువు వద్దనే నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు మరియు బిజెపి నాయకులు, వివిధ మోర్చాల నాయకులు మరయు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హరిహర సుతుడు అయ్యప్ప మహా పడిపూజ





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని బైరాన్ చెరువు వద్ద కార్పొరేటర్ ఆగం పాండు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరడమే కాకుండా విఘ్నాలు లేకుండా చేపట్టిన ప్రతి కార్యం ఫలవంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినికల్సి పుష్పగుచ్ఛం అందజేసిన నగర నూతన పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నియమితులయిన సందర్భంగా బుధవారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిగారినికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## జలమండలి-బల్దియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ బుధవారం ఎం.డి.లైన్స్‌లోని ఓవైసీ కమ్యూనిటీహాల్‌లో జల మండలి,బల్దియా అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకంగా సానిటేషన్, మెయింటెనెన్స్, ఏలక్ట్రికల్,ఇంజినీరింగ్,జల మండలి మెయింటెనెన్స్,ప్రాజెక్టు ఆఫీసర్స్ పెండింగ్ పనుల అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకంగా సమీక్షా సమావేశంలో ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ చర్చించారు. ఈ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు,మజ్లీస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## భక్తుల పాలిటి వర్రపదాయిగా నిలిచిన అయ్యప్ప స్వామి : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారిని రక్షిస్తూ తనను కొలిచే భక్తుల పాలిటి వర్రపదాయిగా అయ్యప్ప స్వామి పూజలు అందుకుంటున్నాడని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం 132-జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ బీరప్ప నగర్ నందుగల శ్రీ కామరాతి సమేత శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవస్థానం ప్రాంగణంలో కవాడి చంద్రారెడ్డి, కవాడి గోపాల్ రెడ్డి (గురు స్వామి), కవాడి జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తుల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి అయ్యప్ప స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవారాధనతో మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు చేపట్టిన పనుల్లో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీను, పారినాయుడు, ఇతర స్వాములు మురళీ కృాష్ణ, అన్నం నాయుడు, కృాష్ణ, కృాష్ణారెడ్డి, స్థానిక కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష మోక్షదాయకం : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : అయ్యప్పస్వామి దీక్ష అందరికీ మోక్షదాయకమని, స్వామియే శరణమయ్యప్ప స్మరణ శుభదాయకమని మనసారా అయ్యప్ప స్వామిని కొలవడమే దీక్ష యొక్క పరమార్థం అనీ ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు అన్నారు. బుధవారం బాచుపల్లి భైరుని చెరువు శివాలయం వద్ద ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా విచ్చేసి అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, అయ్యప్ప స్వామి మాలధారులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన కెఎస్ఆర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృాఎద్ధి స్త్రీలు, శిశు సంక్షేమ శాఖల మంత్రి దన్సరి అనసూయ (సీతక్క) ను బుధవారం వారి స్వగృా ఎహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఛత్తీస్ గడ్ రాష్ట్ర మహిళా ఇంచార్జ్, అఖిల భారత మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తెలంగాణ ఉక్కు మహిళ సీతక్కను కలిసి వారికి శుభాకాంక్షలు తెలపటం చాలా సంతోషముగా ఉందని కొలను శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శ్రీనివాస రావు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## కమలా ఆసుపత్రిలో తలసిమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతలసిమియా అండ్ సికెల్ సెల్ పేషంట్లకు రక్తదానం అందించేందుకుగాను రాజేంద్రనగర్‌లోని కమలా హాస్పిటల్ అండ్ రిసర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు పాల్గొని, తలసిమియా రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ఆసుపత్రి సి.ఈ.ఓ. అండ్ సెక్రెటరి డా. సుమన్ జైన్‌నుకల్సి చర్చించి తమవంతు సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రజనీ ఎస్., సేనా ప్రతినిధులు సూర్య,మనోజ్,నరేష్ పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రిలో ట్రాన్స్ మేల్‌కు లాపరోస్కోపిక్ అసిస్టెడ్ వెజినల్ హిస్టెరెక్టమీ ఆపరేషన్ విజయవంతం-డా.బి.నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఉస్మానియా ఆసుపత్రిలో మొట్ట మొదటిసారిగా లింగ మార్పిడి శస్త్ర చికిత్సను నిర్వహించి వైద్య రంగంలోనే సరికొత్త రికార్డును సృష్టించింది. ఉస్మానియా ఆసుపత్రి వైద్య నిపుణులు అరుదైన శస్త్ర చికిత్సలను నిర్వహించడంలో తమదైన ప్రత్యేకతనుచాటి తమ సత్తాను చాటుతున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తమ ఆసుపత్రి వైద్య నిపుణుల బృందం మొట్ట మొదటిసారిగా లింగ మార్పిడి శస్త్ర చికిత్సనుసైతం ఎంతో దిగ్విజయంగా నిర్వహించి, తమ ఆసుపత్రికే సరికొత్త రికార్డును సృష్టించారని,ఇప్పటికే తమ ఆసుపత్రిలో ఎన్నో రకాల శస్త్ర చికిత్సలు నిర్వహించి,ఆసుపత్రి పేరు,ప్రఖ్యాతులను తీసుకువస్తున్న వైద్య నిపుణుల బృందానికి తాను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ తెలిపారు. వరంగల్ జిల్లా ధర్మసాగర్ సాయిపేట్ గ్రామానికి చెందిన సోలంపెల్లి సోను (యశ్వంత్‌కుమార్) 23సంవత్సరాలు. ఇతడు పుట్టుకతోనే స్త్రీ అవయవాలను పోలిన లక్షణాలతో బాధపడుతున్నాడు. గ్రామంలో సూటిపోటీవారి బాధలు భరించక యశ్వంత్‌కుమార్ వరంగల్ పట్టణంలోనే డాక్టర్‌ను చూయించగా, అందుకు ఆ డాక్టర్ అందుకు లింగ మార్పిడి శస్త్ర చికిత్సయే సరియైనదని యశ్వంత్‌కుమార్‌కు తగిన వైద్య సలహా ఇచ్చారు. అందుకుగాను లింగ మార్పిడికోసం యశ్వంత్‌కుమార్ ఉస్మానియా ఆసుపత్రికివచ్చి సంబంధిత డాక్టర్లను ఆశ్రయించారు. అందుకు అక్కడి డాక్టర్లు లింగ మార్పిడి శస్త్ర చికిత్సతోనే సమస్య పరిష్కారమవుతుందని వివరించారు. అందుకు రోగి వెంటనే డాక్టర్ల సలహా ప్రకారం ఆసుపత్రిలో చేరారు. అనంతరం ఈ యువకుడికి పరీక్షలు నిర్వహించిన వైద్య నిపుణులు ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్‌కు వివరించారు. అందుకు డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా ఏండోక్రైనాలజీ,సర్జరీ, ఆనస్థీషియా వైదుల్య బృందం,పేట్ల బుర్జులోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మాలతి,వైద్య నిపుణుల సహకారంతో ఆ యువకుడికి ఇటీవలే ఉస్మానియా ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ అసిస్టెడ్ వెజైనల్ హిస్టరెక్టమీ శస్త్ర చికిత్సను నిర్వహించి,హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీని అందించారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రి వైద్య నిపుణులు స్త్రీ జనేంద్రీయ నిపుణుల బృందం ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌లో సుమారు నాలుగు గంటలపాటు ఎంతో శ్రమించి,యశ్వంత్‌కుమార్‌కి పురుషుడిగా అవయవ మార్పిడి శస్త్ర చికిత్సను ఎంతో దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తెలిపారు. శస్త్ర చికిత్స అనంతరం కోలుకున్న యశ్వంత్‌కుమార్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్‌తోపాటు వైద్య నిపుణుల బృందంఅంతాకల్సి రోగిని పరామర్శించి, అతని యోగ క్షేమాలు అడిగితెలుసుకోగా, రోగి అందుకు తాను ఆరోగ్యంగానే ఉన్నట్లు వారికి తెలిపారు. లింగ మార్పిడి శస్త్ర చికిత్సను ఎంతో విజయవంతంగా నిర్వహించి,ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను నిలబెట్టినందుకు ప్రత్యేకంగా వైద్య నిపుణుల బృందానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. లింగ పరివర్తన ప్రక్రియలో భాగంగా ఎంతో జాగ్రత్తగా ఉండాలని యశ్వంత్‌కుమార్‌ను సూచించారు. శస్త్ర చికిత్స అనంతరం యువకుడిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచామని, ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డా. బి. నాగేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. డా. మహ్మద్ రఫీ,ఆనస్థీషియా విభాగం అధిపతి డా. పాండు నాయక్, డా. పావనీ, డా. బాలాజీ, డా. మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం నాణ్యతతో వేయాలి





హయత్ నగర్ మేజర్ న్యూస్:హయత్ నగర్ డివిజన్ లోని నరసింహ రావు నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం అధికారులతో కలిసి రోడ్డు లెవెల్స్ నీ పరిశీలించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని రోడ్డు లెవెల్స్ సక్రమంగా చూసుకొని వేయాలని అధికారులను కోరారు. ఈ యొక్క పర్యవేక్షణలో డీఈ దామోదర్, ఏఈ నరేంద్ర తేజ, ప్రధాన కార్యదర్శి గోవింద ఆచారి, కాలానివాసులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సైన్స్‌పై ఇండో యుఎస్ వర్క్‌షాప్

### మహీంద్రా విశ్వవిద్యాలయం ఫ్లోరిడా విశ్వవిద్యాలయం సహకారంతో



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహీంద్రా విశ్వవిద్యాలయం ఫ్లోరిడా విశ్వవిద్యాలయం సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సైన్స్పై ఇండో యుఎస్ వరాప్ రెండో ఎడిషన్ నిర్వహించింది. కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, మెషీన్ లెర్నింగ్, కంప్యూటర్ సైన్స్ తదితర రంగాలలో ఆలోచనల మార్పిడిని పెంపొందించడం ద్వారా ప్రఖ్యాత అంతర్జాతీయ, జాతీయ స్పీకర్లు తమ అనుభవాలను పంచుకోవడానికి ఈ వరాప్ ఒక డైనమిక్ వేదికగా ఉపయోగపడింది. మహీంద్రా యూనివర్శిటీ ప్రొఫెసర్ ప్రఫుల్ల కలాపతవు, ప్రముఖ డాక్టర్ సర్తాజ్ సాహ్ని, ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమానికి సహ-అధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రముఖ వక్తలు ప్రొఫెసర్ కనప్పన్ పళనియప్పన్, ప్రొఫెసర్ గుణసీతారామన్, ప్రొఫెసర్ దేవిక పీ మదల్లి, ప్రొఫెసర్ ఎస్ఎస్ అయ్యంగర్, ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి, ప్రొఫెసర్ సంగుతేవర్ రాజశేఖరన్, ప్రొఫెసర్ ఆరిఫ్ ఐ సర్వత్ ఉన్నారు. ప్రొఫెసర్ దీపక్ ఖాజాంచి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఈ వరాప్ లో అధ్యాపకులు, పరిశోధకులు, నిపుణుల మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలను సులభతరం చేసింది. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి మాట్లాడుతూ ఈ వరాప్ యువ పరిశోధకులు, విద్యార్థులు ఈ రంగంలోని ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి అవకాశం కల్పించిందన్నారు. ఈ ఎక్స్పోజర్ వారి పరిశోధన ప్రయత్నాలను కొనసాగించడానికి, అర్థవంతమైన పురోగతికి దోహదం చేస్తుందన్నారు. ఎఫ్ పీ ఎల్ – ఎఫ్ ఐ యూ సోలార్ ఫెసిలిటీ, ఈ పీ ఎస్ విశిష్ట స్కాలర్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఆరిఫ్ సర్వత్ మాట్లాడుతూ శక్తి, స్థిరత్వంలో నిజ సమయ సవాళ్ల నేపథ్యంలో, మిలియన్ల మంది వినియోగదారులను నిర్వహించడం, నిమిషానికి నిమిషానికి డేటాను విశ్లేషించడం, పంపిణీ చేయబడిన శక్తి వనరులను ఏకీకృతం చేయడం చాలా కీలకమన్నారు.



గిన్నారపు ఆది నారాయణవి రచించిన నానీల సుగంధం పుస్తకావిస్కరణ సభ రవీంద్ర భారతి లో జరిగింది. తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ వీసీ ఆచార్య ఎన్.గోపీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. డాక్టర్.ఎన్.రఘు డాక్టర్ పీ.లలిత వాణీ డాక్టర్ యం.దేవేంద్ర డాక్టర్ ఎస్ చంద్రయ్య పాల్గొన్నారు. సాహితీ జిగీష ఈ కార్య క్రమాన్ని నిర్వహించింది. ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్

## ఆర్టీసి బస్సులో ప్రయాణించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి వివరించిన కార్వాన్ కాంగ్రెస్ పార్టీ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ ఏన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఏన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో రెండు పథకాలకు నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారంచుట్టి,మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి,మహిళల ఆదరణను చూరగొన్న ఘనత సి.ఎం. రేవంత్‌రెడ్డికే దక్కిందని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ “ఏ” బ్లాకు అధ్యక్షులు కురకుల కృష్ణ,జిహెచ్ఎంసి కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్,అబ్దుల్ హమీద్,జియాగూడ,గోల్కొండ డివిజన్ నేతలు గజ్రే కిషన్,హబీబ్‌లు చెప్పారు. మంగళవారం వారు ఆర్టీసి బస్సులో ప్రయాణించి, మహిళలకోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం గురించి మహిళలనుంచి వారి అభిప్రాయాలను సేకరించారు. అందుకు మహిళలనుంచి కాంగ్రెస్‌పార్టీపట్ల,సి.ఎం. రేవంత్‌రెడ్డిపట్ల ఎంతో ఆదరణ లభించిందని వారు చెప్పారు.

# వారంలో 4 రోజులు గ్రామాల్లో పర్యటించాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13)ః జిల్లా అధికారులందరూ వారానికి నాలుగు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి పర్యటనలు, అటెండెన్స్ యాప్ హాజరు పై సమీక్షించారు.

**CHANGE OF NAME**
I, KUKKASAVU SURESH R/O. H.no:- 3 - 5 - 94, Old Post office Lane, LB Nagar, Saroornagar (mandal) Ranga Reddy Dist 500074, T.S. Changed my name as Mr. TEEGALA SURESH S/O. TEEGALA YADAGIRI.

## ఆటో డ్రైవర్లు ... అధైర్య పడవద్దు

**కాంగ్రెస్ పార్టీ ఆటో విభాగం రాష్ట్ర కార్యదర్శి రుదక్ష మల్లేష్ వెల్లడి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారని అఖిలభారత అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కాంగ్రెస్ (కె కె సి ) రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ పేర్కొన్నారు. బుధవారం కౌశల్ సమీర్ ఆధ్వర్యంలో కేకేసి విభాగం రాష్ట్ర నాయకులు భట్టిని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకేసి ఆటో విభాగం రాష్ట్ర కార్యదర్శి రుదక్ష మల్లేష్ మాట్లాడుతూ.... ఆటో డ్రైవర్లు అధైర్య పడవద్దు అని హితబోధ చేశారు. 15 రోజులు ఓపిక పడితే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు . ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఆటో సంఘాల నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు .తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ఆటో డ్రైవర్ల సంక్షేమం గురించి ఆలోచించలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 రోజులు కూడా గడవక మునుపే ప్రతిపక్ష నాయకులు ఆటోడ్రైవర్లను రెచ్చగొట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి పెద్దపీట వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేకేసి నాయకులు పింగళి సంపత్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి, కృాఎష్ణవేణి ,లాలా రాజ్ ,ఎర్రవెల్లి రాములు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జననేతకు అభిమానుల శుభాకాంక్షల వెల్లువ..



కాప్రా,మేజర్ న్యూస్:సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గానికి చెందిన పలువురు అధికారులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేసే నాయకుడికి ప్రజలు ఎప్పుడూ మద్ధతు ఉంటుందని నా విజయంతో మరోమారు నిరూపితమైందన్నారు. మీ ప్రేమ, అభిమానాలు నాపై ఎప్పుడూ ఎలాగే ఉండి నాకు మద్దతుగా నిలవాలన్నారు.




హైదరాబాద్లోని మార్క్స్ మీడియా సెంటర్లో బుధవారం జరిగిన ఎలియనోర్ ఇంటర్నేషనల్ – ఫ్యాషన్ షో ఫర్ ఎ కాజ్ తేదీలను ప్రకటించిన ప్రెస్ మీట్లో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రవణ్ కుమార్తో పాటు మోక్షజ్ఞ రెడ్డి. హైదరాబాద్–ఎలియనోర్ ఇంటర్నేషనల్లో కాజ్ టు ఫీచర్ కోసం అంతర్జాతీయ ఫ్యాషన్ షో – ఫ్యాషన్ షో ఫర్ ఎ కాజ్ 17 డిసెంబర్, 2023న హైదరాబాద్లో పార్క్ హయత్, బంజారాహిల్స్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎలియనోర్ ఇంటర్నేషనల్ 8 మంది ప్రభుత్వాలకు శానిటరీ న్యాప్కిన్లు పంపిణీ చేస్తామన్నారు. హైదరాబాద్లోని పాఠశాలలు. నిర్వాహకులు ఇంటరాక్ట్, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రవణ్ కుమార్ ప్రెస్ మీట్లో మీడియాతో మాట్లాడుతూ ఎలియనోర్ ఇంటర్నేషనల్ – ఫ్యాషన్ షో ఫర్ ఎ కాజ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు . కార్యక్రమం లో నిరుపమ వర్మ గోపతి, స్రవంతి కందాడి, ఎస్.సబితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

## మాజీ సీఎం కెసీఆర్‌ను పరామర్శించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ ని, నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బిఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి తో కలిసి యశోద ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నీ డాక్టర్లను అడిగి తెలుసుకుని కేసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## లీడర్‌షిప్ అవార్డ్ ఎక్సలెన్స్ అవార్డ్ సొంతం చేసుకున్న కృష్ణా పెరల్స్ అండ్ జ్యువల్లర్...




సోమాజిగూడ/మేజర్ న్యూస్:సాటిలేని అంకితభావం కలిగన వారసత్వం కృాఎష్ణా పెరల్స్ జ్యువెలర్స్ బంగారు ఆభరణాల సంస్థ సొంతమని తమ ఆభరణాల నాణ్యత, ట్రస్ట్ స్వచ్ఛత కి గుర్తింపు పొందిందని సంస్థ అంకిత్ అగర్వాల్ తెలిపారు.కృాఎష్ణా పెరల్స్ జ్యువెలర్స్ అంకితభావం, కృాఎషి పనితనం, బ్రాండ్‌కు గుర్తింపు గా లీడర్‌షిప్ అవార్డ్ ఎక్సలెన్స్ ను సంస్థ యజమాని అంకిత్ అగర్వాల్ స్వీకరించారు. అవార్డును అందుకున్న అనంతరం ఏర్పాటు చేసిన విలఖరుల సమావేశం లో అగర్వాల్ మాట్లాడుతూ తెలంగాణ లీడర్‌షిప్ అవార్డు– ఎక్సలెన్స్ అవార్డు బెస్ట్ రిటైల్ కంపెనీ ఆభరణాలను పొందిందనీ అందుకు ఎంతో సంతోషం గా ఉందని తెలిపారు. 11 స్టోర్‌లతో బ్రాండ్ వివిధ భౌగోళిక ప్రాంతాలలో విస్తరించి ఉందనీ , వినియోగదారులకు ఉత్తమమైన ఆభరణాలు అందించడమే లక్ష్యంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప దీక్షతో మనసును పునీతం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ :అయ్యప్ప దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువు అని, శరణు ఘోషతో దయాంతరాల్లోని కరుణను వెలికితీసే సాధనే ఈ అయ్యప్ప స్వామి దీక్ష అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని శివాలయం వద్ద నిజాంపేట్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవానికి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి కృాఎప అందరిపై ఎల్లప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.కోదండరామ్‌నుకల్సి పుష్పగుచ్ఛంను అందజేసిన టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ బుధవారం మర్యాద పూర్వకంగా తెలంగాణ జేఏసి మాజీ చైర్మన్,తెలంగాణ ఉధ్యమ రధసారధి ప్రొ. కోదండరామ్‌ను కల్సి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో టి.ఎన్.జి.ఓ.యూనియన్ ఉద్యోగులు నూతన ప్రభుత్వంతోకల్సి అన్ని సాంఘిక సంక్షేమ కార్యక్రమంలో తమవంతు సహాయం తప్పక చేస్తుందని,బంగారు తెలంగాణ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర తప్పకుండా ఉంటుందని ఆయన చెప్పారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరకు అభినందనలు

**ఆరోగ్యశాఖ మంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన గొట్టిముక్కల పాండురంగ రావు**



హైదరాబాద్, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిగా ఎన్నికైన అందోల్ ఎమ్మెల్యే దామోదర రాజానర్సింహా కు అభినందనలు తెలిపారు గొట్టిముక్కల పాండురం గారావు. తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు దామోదర రాజనర్సింహకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పాండు రంగారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మూడో ప్రభుత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన దామోదర రాజనర్సింహా నాయకత్వంలో వైద్యరంగం ఎంతగానో అభివృాఎద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**- పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త**



హయత్ నగర్ మేజర్ న్యూస్:రామంతపూర్ లోని సాయి స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ మహా పడిపూజ లో తెలంగాణ టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి స్వామి గౌతమ్ కన్నె స్వామి తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ గౌడ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ మధుసూదన్ రెడ్డి నగర్ కి చెందిన శనిగరం కరుణాకర్ గారి ఇంట్లో జరిగిన అయ్యప్ప స్వామి మహపడి పూజలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ .ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# 16న పీపుల్స్ ప్లాజాలో పల్లె ఆటలతో పసందైన కార్యక్రమం

## తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పల్లెల్లో ఆడిన ఆటలు ప్రస్తుత తరానికి తెలియవు ,అవి గుర్తుకు వచ్చేలా పీపుల్స్ ప్లాజా లోని నెక్లెస్ రోడ్డు వద్ద ఈ నెల 16న నా ఊరు .... ఆ రోజులు ...పేరుతో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో అవసరం ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్నామని సంఘం ఇండియన్ కోఆర్డినేటర్ డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో అవసరం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెట్ వికాస్ ఖర, కృూఎష్ణమూర్తి లతో కలిసి వారు మాట్లాడారు. ఈనెల 13 నుంచి 23 వరకు తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో సేవా డేస్ పేరిట వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. వీటిల్లో భాగంగా ఈనెల 16న నెక్లెస్ రోడ్డులో తాము చిన్నతనంలో పల్లెల్లో ఆడిన ఆటలు, జానపద గీతాలు ప్రదర్శనతో పాటు 5కే రన్ కూడా ఉదయం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఇండియన్ ట్రెడిషనల్ గేమ్స్ లో ఆసక్తి ఉన్నవారు పాల్గొనడంతో పాటు వారు కూడా తమ చిన్ననాటి ఆటలను ప్రదర్శించవచ్చునని పేర్కొన్నారు. ఈ ఆటలు నచ్చిన వారికి తాము అవసరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేర్పిస్తామని వెల్లడించారు. వీటి ప్రదర్శన ప్రధాన ఉద్దేశం మరుగున పడిన ఈ ఆటలను వెలుగులోకి తీవడమేనని సూచించారు. ఈ ప్రదర్శనలో గోళీలు, టైరు , లట్టూ, బాల్స్, అష్టాచమ్మా, తొక్కుడు బిల్ల ,సెవన్ స్టోన్స్ ,రింగ్ బాల్, వంటి ఆటలు ఉంటాయని అన్నారు. సాయంత్రం కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించబడతాయని చెప్పారు. వీటి ద్వారా ఖర్చు తక్కువ ఆనందం ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఈ వేడుకల్లో చివరి రోజైన 23న రవీంద్ర భారతిలో ముగింపు కార్యక్రమాలను, వివిధ రంగాల ప్రముఖుల మధ్యలో ఘనంగా నిర్వహించనున్నానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మణిపూర్ ,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు జగ్లింగ్ ,బ్యాలెన్సింగ్ యాక్ట్ ,లట్టు ,ఆక్రోబెటిక్స్ వంటి ఆటలను ప్రదర్శించారు. ఆసక్తి కలిగిన వారు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ ట్రెడిషనల్ గేమ్స్ ను తిలకించి ,నేర్చుకోవలసినదిగా డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### అవినీతిలో కూరుకుపోయిన పట్టణ ప్రణాళిక విభాగం

# కోకొల్లలుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపించాల్సిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మామూళ్ల మత్తులో అక్రమ సరదాలకు బాసటగా నిలుస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం ఏ నియమ నిబంధనలు పెట్టినా ఆచరణలో సాధ్యం కాకుండా పోతుంది. అక్రమ నిర్మాణాలను అడ్డ కట్ట వెయ్యడంలో పట్టణ ప్రణాళిక అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. కళ్ళ ముందే పేకమేడల్లా బహుళ అంతస్తులు వెలుస్తున్నా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. స్లాబ్‌కు ఇంత అని రేటు నిర్ణయించి స్వయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు కింది స్థాయి సిబ్బంది నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతంలో ఇరుగు, పొరుగు వాళ్ళు ఫిర్యాదులు చేస్తే ఆయా భవన నిర్మాణాల యజమానులతో కుమ్మక్కైన అధికారులు మున్సిపల్ నిబంధనలను ఏ విధంగా అతిక్రమించాలో యజమానులకు నేర్పిస్తున్నారు. నిర్మాణాలలో ఉన్న భవనాలకు ముందు ఎలివేషన్ పూర్తి చేసి రంగులు వెయ్యమని సూచిస్తున్నారు. తరువాత ఎవ్వరు ఫిర్యాదు చేసినా ఏ ఇబ్బంది ఉండదని ఇంటి యజమానులకు, బిల్డర్లకు సూచిస్తూ ఉచిత సలహాలు ఇస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ రెండు చేతులా సంపాదిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. క్షేత్ర స్థాయిలో నిర్మిస్తున్న నిర్మాణాలు ప్రభుత్వ అధికారులకు తెలియకపోవడం హాస్యాస్పదం అంటున్న స్థానికులు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలపైన సంబంధిత అధికారులపైన తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని ముషీరాబాద్ డివిజన్ అరుణ సొసైటీ లో రోడ్డుపనులు మరియు బాపూజీ నగర్ లో ఫుట్పాత్ పనులు పర్యవేక్షించారు ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠా గోపాల్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, ముషీరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, అజయ్ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, లక్ష్మి గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చ కుర్తి ప్రభాకర్, రవి యాదవ్, టెంట్ హౌస్ సీను, టి ఆర్ గోవింద్, బలవంత రాజ్, గోరఖ్నాథ్, శ్రీకాంత్, కేశవురం అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్‌లో 16వ రోజు విజయవంతంగా

## అయ్యప్ప స్వాముల అన్నదానం

### అన్నదానం చేసిన అంజద్‌ఖాన్ నజీమా దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభయాంజనేయ స్వామి కమిటి ఆధ్వర్యంలో త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం 16వ రోజు విజయవంతంగా నిర్వహించారు. అన్నదాన ప్రభువులు మహ్మద్ అంజద్‌ఖాన్ నజీమా దంపతులు 3 వందల మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడానికి సహకరించి తమ మత సామరస్యాన్ని చాటుకున్నారు. అయ్యప్ప స్వామి అనుగ్రహం వారికి సంపూర్ణంగా కలగాలని అయ్యప్ప స్వాములు దీవించారు. అన్నదాన ప్రభువులకు అభయ ఆంజనేయ స్వామి కమిటి తరపున కృతజ్ఞతలు తెలిపారు. మాజీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయ కమిటి చైర్మన్ కొత్త శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నితి అన్నదాన కార్యక్రమంలో సాహెబ్‌నగర్ సీనియర్ గురుస్వామి ఎం. సురేష్‌గౌడ్, దాస్‌గౌడ్ గురుస్వామి, రాంబాబుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్ గురు స్వామి, శ్రావణ్‌గౌడ్, శివ, వికాస్, సూరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నాచారం, మేజర్‌న్యూస్ :భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్‌లో 17 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతు అశోక్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోదాస్ లక్ష్మినారాయణ, కటార్ల భాస్కర్, రంగు మల్లికార్జున్‌గౌడ్, వంగేటి సంజీవరెడ్డి, బుసాని రఘు, నాగేందర్, ప్రవీణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# శివ పార్వతుల కళ్యాణం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పూస స్వామి ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో.. ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి నేత పూసరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఆది ఆదిదంపతులైనటువంటి శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముషీరాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు ముఠా గోపాల్ మరియు వారి ధర్మపత్ని ముఠా సరోజమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 17న ' హర్షిణి ' కూచిపూడి నృత్యోత్సవం..



ముషీరాబాద్/రవీంద్ర భారతి, మేజర్‌న్యూస్ ః నృత్యగురువు ఎల్.హర్షిణి శ్రీనివాస్ తన శిష్యులతో కలసి కూచి పూడి నృత్యోత్సవం నిర్వ హిస్తున్నారు. ఉప్పల్ శిల్పా రామంలో ఈనెల 17న సాయంత్రం 6గం టలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు హర్షిణి ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. శ్రీవెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ వ్యవ స్థాపకులు,సాగ్ ఇన్ఫైనైట్ క్రియేటివ్స్ లిమిటెడ్ సీఈఓ డా.అజితా సురభి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.క్రిష్ణవేణి గ్రూప్ ఆఫ్‌స్కూల్స్ (షేక్‌పేట్)ప్రిన్సిపాల్ మోత్కూరు మధుకర్‌రావు ,డా.మోత్కూరు మాణ ిక్యారావు(గవర్నమెంట్ ఆయుర్వేదిక్ కాలేజీ ప్రిన్సిపాల్.పదకవితా కీర్తిపురస్కార గ్రహీత) అతిథులుగా హాజరవుతున్నారని నృత్యగురువు హ ర్షిణి పేర్కొన్నారు.



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ నియోజకవర్గంలోని గాయత్రి హిల్స్ జూబ్లీహిల్స్ డివిజన్లో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్) కార్యక్రమంలో మోహన్ యాదవ్ గారితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# తెలుగులో అత్యధికంగా స్ట్రీమ్ చేయబడిన కళాకారుడిగా అగ్రస్థానంలో..ఎస్.ఎస్ తమన్

## -అత్యధికంగా ప్లే చేయబడిన తెలుగు పాట -నా రోజా నువ్వే




హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి):డౌన్లోడ్ లు రోజువారీ యాక్టివ్ వినియోగదారుల పరంగా భారత దేశంలో నంబర్ -1 మ్యూజిక్ స్ట్రీమింగ్ యాప్ అయిన వింక్ మ్యూజిక్ ఇటీవలే వింక్ రివైండ్ 2023ని ఆవిష్కరించింది. ఈ సంవత్సరం భారతీయ సంగీత రంగాన్ని శాసించిన టాప్ ఆర్టిస్టులు,ఆల్బమ్లు పాటలను ప్రకటించింది. ప్రముఖ తెలుగు ప్లే బ్యాక్ సింగర్ ఎస్.ఎస్ తమన్ తెలుగు భాషలో వింక్ మ్యూజిక్ లో అత్యధిక స్ట్రీమ్ చేసిన ఆర్టిస్ట్. ప్లాట్ఫామ్లో అత్యధికంగా ప్రసారం చేయబడిన తెలుగు పాటల జాబితాలో కుషిచిత్రంలోని నా రోజా నువ్వే ట్రాక్ అగ్రస్థానంలో ఉంది. దసరా ఆల్బమ్లోని చమ్కీలా అంగీలేసితర్వాతి స్థానంలో ఉంది. తెలుగు టాప్ 20,ఎస్పీబి మధుర గీతాలు 2023లో అత్యధికంగా ప్రసారం చేయబడిన తెలుగు ప్లేలిస్ట్లు. ఈ సంవత్సరం రివైండ్ మ్యూజికల్ రాశిచక్రం వంటి ప్రత్యేక అంశాలను అందిస్తుంది.ఇది అభిమానుల మమేకాన్ని ట్రాక్ చేసే ఇంటరాక్టివ్ యాక్టివిటీ బ్యాడ్జ్. వినియోగదారుల అత్యంత అభిమాన ఆర్టిస్టులను బహిర్గతం చేస్తుంది. వింక్ శ్రోతలు వారి టాప్ పాటల యొక్క వ్యక్తిగతీకరించిన ప్లేజాబితాను కూడా స్వీకరించారు. తమ అభిమాన కళాకారుడి నుండి ప్రత్యేక వీడియో సందేశంతో పాటు. వింక్ స్టూడియో అనేది స్వతంత్ర కళాకారుల కోసం భారతదేశవు అతిపెద్ద సంగీత పంపిణీ ఆవరణ వ్యవస్థ. ఇది 1300 కంటే ఎక్కువ బలమైన కళాకారుల సంఘంగా ఉంది. ఈ కళాకారులలో 55% శాతం మంది ఈశాన్య రాష్ట్రాల నగరాలతో సహా నాన్-మెట్రోపాలిటన్ ప్రాంతాల నుండి వచ్చారు. ఈ సృాఎజనకారులకు సృాఎజనాత్మక వ్యక్తీకరణకు మార్గాలను అందించడం ద్వారా.. డబ్బు ఆర్జన,దృాఎశ్యమానతతో వారి సవాళ్లను పరిష్కరించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంలో ప్లాట్ఫామ్ పాత్రను ఇది నొక్కి చెబుతుంది. ఆండ్రాయిడ్ డ్రైవ్ మోడ్, ఆండ్రాయిడ్ ఆటో, సిరి, యాపిల్ కార్ ప్లే, గూగుల్ నెస్ట్, యాపిల్ వాచ్, గూగుల్ అసిస్టెంట్తో సహా మొత్తం శ్రేణి ప్లాట్ ఫామ్ లలో వింక్ మ్యూజిక్ యాక్సెస్ చేయబడుతుంది. అత్యధికంగా స్ట్రీమ్ అయిన తెలుగు పాటలు పాట గాయకులు నా రోజా నువ్వే (హేషామ్ అబ్దుల్ వహాబ్), చమ్కీలా అంగీలేసి (ఢీ,రామ్ మిరియాల),సంతోష్ నారాయణన్ ( నిజమే నే చెబుతున్నా),

సిద్ శ్రీరామ్‌ఆరాధ్య (కుషి నుండి) (తెలుగు) చిన్మయి, (హేషామ్ అబ్దుల్ వహాబ్, సిద్ శ్రీరామ్)ఎన్నో రాతలోస్తాయి రీమిక్స్ సాంగ్ (ఎస్పీ చరణ్) , సమీర భరద్వాజ్, దర్శన దర్శన (రాజేంద్రన్, హేషామ్ అబ్దుల్ వహాబ్), మావా బ్రో (రామ్ మిరియాల), ప్రియా మిథునం (తెలుగు) కార్తీక్, శ్వేతా మోహన్, పొట్టి పిల్ల (రామ్ మిరియాల)ఓరి వారి(సంతోష్ నారాయణన్)

1. సెప్టెంబర్ 2014: భారతదేశంలో ప్రారంభించ బడింది; 4 రోజుల్లో 1 లక్ష డౌన్లోడ్లను దాటింది. 2.ఫిబ్రవరి 2015: 5 మిలియన్ యాప్ డౌన్లోడ్ లను దాటింది. 3.జూన్ 2015: డేటా సేవ్ మోడ్ను ప్రారంభించింది 4.నవంబర్ 2015: 12 మిలియన్ ఇన్స్టాల్లను దాటింది 5. జనవరి 2016: ఎమ్పి3 ప్లేయర్ ఫంక్షన్ని పరిచయం చేసింది.లోకల్ ఎమ్పి3,ఫైల్ను ప్లే చేస్తుంది. 6. మార్చి 2017: 50 మిలియన్ ఇన్స్టాల్లను దాటింది. 7.జనవరి 2018: 75 మిలియన్ల ఇన్స్టాల్ ను దాటింది. 8.డిసెంబర్ 2018: ప్లేస్టోర్లో భారతదేశవు అత్యంత వినోదాత్మక యాప్గా ఓటు వేయబడింది. 9. జనవరి 2019: 100 మిలియన్ ఇన్స్టాల్లను దాటింది. 10.ఆగస్టు 2022: వింక్ స్టూడియో ప్రారంభించ బడింది. 11. ఆగస్టు 2023: డాల్బీతో వింకీ భాగస్వామ్యం 12. సెప్టెంబరు 2023: లవ్ ఆల్తో పంపిణీకి వెంచర్లు.

# పేద విద్యార్థులకు వైఆర్‌పి ఫౌండేషన్ అండ

## చైర్మన్ వెలిశాల రవి ప్రసాద్.



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :సమాజంలోని పేద విద్యార్థిని, విద్యార్థులకు వై ఆర్ పి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటూ వారి విద్యకు సహాయ సహకారాలు అందిస్తామని వైఆర్పి ఫౌండేషన్ చైర్మన్ వెలిశాల రవి ప్రసాద్ అన్నారు. బుధవారము తన జన్మదినము సందర్భంగా ఆర్కే పురం లోని వై ఆర్ పి రాష్ట్ర కార్యాలయంలో పేద విద్యార్థిని ,విద్యార్థులకు రూ .5 లక్షల చెక్కులను అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా ఆర్థిక సమస్యలతో చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతోనే వై ఆర్ పి ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులను గుర్తించి వారి ఉన్నత చదువులకై సహాయం అందజేస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరమైతే వై ఆర్ పి కార్యాలయంలో సంప్రదిస్తే తమ సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకొని వారికి సహాయం చేసేందుకు ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే వెంకట్ రెడ్డి, నరసింహారావు, ఎడ్ల కృష్ణారెడ్డి, శేషగిరిరావు, మురిశెట్టి శ్రీనివాస్, వాసు, శరత్ చంద్ర, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ల కొత్త పైప్ లైన్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రామ్ నగర్ డివిజన్ హరి నగర్ వైట్ హౌస్ వద్ద మంచినీళ్ల పైపు పగిలిపోవడం జరిగింది. రాంనగర్ కార్పొరేటర్ రవిచారి స్పందించారువాటర్ వర్క్స్ డీ జీ ఎం మోహన్ రావు కి కాల్ చేసి అక్కడ కొత్త లైన్ వేయించడం జరిగింది రామ్ నగర్ కార్పొరేటర్ రవి చారి నీ స్థానికులు అభినందించారు.



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈ రోజు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ద్వారా కేంద్రీయ విద్యాలయ స్కూల్ భువనగిరి లో అవగాహన మరియు ప్రామాణిక రచన పోటీల నిర్వహించారు ఈ కార్యక్రమానికి వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు బి ఐ ఎస్ రిసోర్స్ పర్సన్ గా విద్యార్థులకు బి ఐ ఎస్ యొక్క స్టాండర్డ్స్ దాని ఉపయోగాలు, స్టాండర్డ్ నియమాలపై విద్యార్థులను అవగాహనపరిచారు అనంతరం విద్యార్థులకు స్టాండర్డ్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు వుట్టిలో పాల్గొని ఎగ్జామ్ రాసిన విద్యార్థుల్లో 4 ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి 1స్ట్ ప్రైస్ 1200/- 2ఎండీ ప్రైస్ 800/- 3ర్డ్ ప్రైస్ 600/- మరియూ 4ప్రైస్ 400/- నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది, మరియు పాల్గొన్న వారికి బి ఐ ఎస్ తార్పున సర్టిఫికేట్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్ జిపి యాదవ్, ప్రభాకర్ రిసోర్స్ పర్సన్, గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, మరియు దేవానంద్ గారు పాల్గొన్నారు



# గడ్డం ప్రసాదరావు నియామకంపై అభినందనలు

**-మిత్రుడు శాసనసభ స్పీకర్ గా నియమితులు కావడం హర్షణీయం:**

**-గొట్టిముక్కల పాండురంగా రావు**



హైదరాబాద్,మేజర్ న్యూస్ :ఎమ్మెల్యే గా గెలిపొందిన గడ్డం ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు బోకే అందజేసి అభినందన తెలిపారు. ఈ సందర్భంగాగొట్టిముక్కల పాండురంగ రావు మాట్లాడుతూ గడ్డం ప్రసాద్ తనకు సోదరా సామానుడు మిత్రుడు మాది చాలా పాత పరిచయం మా మిత్రుడు వికారాబాద్ శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచినందుకు నాకు చాలా సంతోషకారంగా వుంది అన్నాడు అంతే కాకా ఎమ్మెల్యే గా గెలవడమే కాకుండా శాసనసభ స్పీకర్ గా కూడా కాబోతున్నందుకు మరింత సంతోశకరమైన విషయం అని అన్నారు మరియు శాసన సభ స్పీకర్ గా ఎన్నికవుతున్న సందర్భంగా మా మిత్రుడు కి హార్థిక శుభాకాంక్షలు అని అన్నారు.

# కెసిఆర్‌ను పరామర్శించిన సీనియర్ నాయకులు ఆర్.వి.మహేందర్ కుమార్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు ను బుధవారం గోషామహల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్, టైగర్ ఆర్. వి .మహేందర్ కుమార్ పరామర్శించారు. నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజలకు అండగా నిలవాలని కోరారు.నిత్యం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడు కేసీఆర్ అని ఈ సందర్భంగా వెల్లడించారు. తెలంగాణ బాపు కెసిఆర్ కోలుకొని తెలంగాణ ప్రజలకు దిశ, నిర్దేశం చేసేలా లక్ష్మీ నరసింహ స్వామి చూడాలని మహేందర్ కుమార్ వేడుకున్నారు.

# మల్లు రవికి సత్కారం



ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్ న్యూస్:ఆర్ ఆర్ ఫౌండేషన్ /సీల్ వెల్ కార్పొరేషన్/ శృాఎతి లయ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో లో రవీంద్ర భారతి లో సినీ సంగీత విభావరి నిర్వహించారు.పూర్వ ఎం పీ మల్లు రవి కి మహాత్మా గాంధీ స్పూర్తి పురస్కారాన్ని అందించారు.కల్చరల్ మినిస్టర్ జూపల్లి కృాఎష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు గాయని ఆమని బండారు సుబ్బారావు రఫీభీమ్ రెడ్డి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

**చెత్త ఆలోచనల కన్నా చెత్త కాదుగా 'చెత్తబండి'!-రమాదేవి కులకర్ణి**

# చెత్తబండి కాదు ఇది విలువల బండి...!!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : రమాదేవి కులకర్ణి రచన 'చెత్తబండి'76పేజీల కవిత్వం.కవయిత్రి సూటిగా మనల్ని ప్రశ్నిస్తున్నట్లు, కోప్పడుతున్నట్లుగా , ఆవేదన గొంతులో కన్పించగా మంచి కవిత్వాన్ని మనకు అందించారు.శ్రీసుధ కొలచన స్వతహాగా కవయిత్రి.కవిత్వానికి మంచి బొమ్మలు వేసి అబ్బురపరిచారు. 'చెత్తబండి'ప్రతీకగా సమాజంలో నెలకొని ఉన్న చెత్తను కవయిత్రి రమాదేవి కులకర్ణి దీర్ఘకవితగా రాసారు.మనం చేయలేని పనులను చేసే సామాన్యుల జీవనాన్ని సహృదయతతో చూసి మానవీయకోణంలో ఈ కవిత్వాన్ని కులకర్ణి అక్షరీకరించారు. "చెత్త ఎత్తుకొని బతికితే చెత్తకాదు.పాయఖానా కడిగితే కంపుకాదు.రోడ్లు ఊడుస్తే మురికి కాదు.అంట్లుతోమితే అవమానం కాదు.పక్కోడిని దోచుకుని .పెండ్లాలను కొట్టి ఆడకూతుర్లను ఏడిపించి,పాఠాలు చెప్పే పంతుళ్ళయ్యి ఉండి కూడా..ఆడపిల్లను నలిపేస్తూ..ప్రైవేటు ఉద్యోగస్థుల రక్తం తాగుతూ .కులం మతంపేరు మీద హింసలు చేస్తూ హైకల్చర్ ముసుగును వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ముసలి తల్లిదండ్రులను ఎక్స్‌ట్రా లగేజిగా భావించే చెదలు పరమ చెత్తవి!!వీటిని అసహ్యించుకుందాం!!"-ఈ భావాలు రమాదేవి కులకర్ణివి. 'రాతలల్ల ఆదర్శాలు ఒంపుతూ చేతలల్ల చెత్త నింపుకున్న రైటర్లు'..అని ఆమె రైటర్లను ఘాటుగా విమర్శించారు. చుట్టూ ఎంతో హింస జరుగుతున్నా స్పందించని సామాజిక బాధ్యతలేని మనిషిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.ఆధునికత తలకెక్కిన నాగరికుల దైనందిన జీవితపువిపరీతపోకడలు,అలవాట్లు, జీవననైజాల్ని కవయిత్రి తీవ్రంగా విమర్శించారు.ఈ తీరు మారాలని దుఃఖపడుతుంది కవయిత్రి.బతుకువిధ్వంసాన్ని ఆపి విలువలు కావాలని కవయిత్రి పదునైన కవిత్వం రాసారు.'ఎదిగామనుకుంటున్న మనుషులు విషనాగుల కన్నా భయానకాలు' అంటుంది కవయిత్రి.చెత్త బుద్ధిగల పరమ చెత్త జీవితాల్ని ఆమె అసహ్యించుకుంటుంది.ఇది చెత్తబండి కాదు విలువల బండి...!!

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

-టిఎస్ఆర్టిసి బలోపేతంతో పాటు కార్మికుల కు ఉద్యోగ భద్రత సర్కారు లక్ష్యం- మధుయాష్కి గౌడ్ -బాధతో 36 సంవత్సరాల బంధాన్ని వదులుకుంటున్నాం -కొందరి స్వార్థం తోనే ఎంప్లాయిస్ యూనియన్ లో చీలికలు -కార్మికుల సంక్షేమం కన్నా పదవులే మిన్న అంటున్న ప్రస్తుత యూనియన్ నాయకులు -ఎంప్లాయిస్ యూనియన్ కి రాజీనామా -ఐఎన్ టీ యుసి లో చేరిక- ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: ఉద్యమాల ఊపిరితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో దశాబ్ద కాలం పాటు రాచరిక పాలన కొనసాగిందని ,మార్పు కోరుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రజా పాలన కు స్వాగతం పలికారని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ అన్నారు. హస్తినాపురం డివిజన్ సాగర్ రింగ్ రోడ్ సమీపంలోని కేకే గార్డెన్ లో టి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మూడు జోన్ల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి సభాముఖంగా అందరి నిర్ణయాల మేరకు ఎంప్లాయిస్ యూనియన్ కి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఐ ఎన్ టి యు సి లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ కార్మికుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏపీఎస్ ఆర్టీసీ దేశవ్యాప్తంగా మొదటి స్థానాన్ని సాధించుకుందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం నియంత పాలనలో టీఎస్ ఆర్టీసీ కనుమరుగయ్యే స్థాయికి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో కార్మికుల పక్షపాతి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, కార్మికుల సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం టి ఎస్ ఆర్ టి సి కార్మికులను నమ్మించి నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలు 55 రోజుల పాటు సుదీర్ఘంగాసమ్మె ను కొనసాగించి రాష్ట్రాన్ని స్తంభింప చేసామని గుర్తు చేశారు. రాష్ట్రం సాధించుకోవడంలో మా కార్మికుల కృషి అనంతమని అన్నారు. కొత్త రాష్ట్రం కొత్త ప్రభుత్వం మా కష్టాలు తీరుతాయి అని భావించిన మాకు చివరికి ఉద్యోగ భద్రత కరువయే స్థాయికి దిగజారమని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు చివరికి రాజ్యాంగం కల్పించిన యూనియన్లను రద్దు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు. కార్మికులమంతా చందాలు పోగు చేసుకుని యూనియన్ కార్యాలయాన్ని నిర్మించుకున్నామని అన్నారు. 36 సంవత్సరాలుగా వామపక్షాలతో కలిసి ఎంప్లాయిస్ యూనియన్ నీడన సేవలందించామని, ప్రస్తుత యూనియన్ నాయకులకు కార్మికుల సంక్షేమాని విస్మరించడం వలనే యూనియన్ కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో మా కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఐఎన్ టి యు సి లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్లేష్, సాయి రెడ్డి ,వినాయక్ రెడ్డి, నగేష్ పటేల్ ,జక్రయ్య ,ఖాసింగౌడ్ ,మాధవి, జయ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మానవతా విలువలు పెరగాలి

-సమాజ హితం భాధ్యతగా స్వీకరించాలి

-ప్రైవేట్, కార్పోరేటర్ ఆసుపత్రులు ఉచితంగా ప్రథమ చికిత్స అందించాలి

-హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ ఏ.ఎస్. శ్రీనివాస్



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః సమాజ హితం ప్రతి ఒక్కర బాధ్యత సమాజంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, ఉన్నత స్థితిలో ఉన్న వారు తమ వంతుగా తమకు చేతనైనంతలో పేదలు, అనాధలకు సహాయ సహకారాలు అందిం చాలన్నది ప్రతి ఒక్కరి కోరిక. అందు కను గుణంగా సమాజంలో మానవతా విలువలు పెరగాలి, జీవన ప్రయాణంలో జరుగుతున్న చిన్న చిన్న ప్రమాదాలను చూసినపుడు మానవీయ కోణంలో తమకు చైతనైనంత వరకు సహకారం అందించాలి. ఆ దిశగా సమాజంలోని ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రులు పయనించాలని, ప్రమాదాలతో, అనారోగ్యంతో ఆసుపత్రులకు వచ్చే వారికి తమ వంతుగా ఉచితంగా ప్రథమ చికిత్స అందించి తమ వంతు మానవతను చాటుకోవాల్సిన అవసరం ఉందని, అది తమ బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఏ.ఎస్. శ్రీనివాస్ కోరారు. ప్రమాదాలు కానీ, రకరకాల జబ్బులతో కానీ ఆసుపత్రికి వచ్చిన వారికి ప్రథమ చికిత్స అందించాల్సిన బాధ్యత ప్రైవేట్ ఆసుపత్రులపై ఉందని, ఇదేమీ కాతని పట్టించుకోకుండా డబ్బుకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం సరైన పద్ధతి కాద ని ఈ విషయాలపై పాలకవర్గాలు ఆలోచించాలన్నారు. క్షతగాత్రులై బాధపడుతున్న బాధితులను గంటలు గంటలు నిలబెట్టడం లేదా డాక్టర్లు ఏమత్రం పట్టించుకోకపోవడం, ఫీజు కడితేనే వైద్యం చేస్తామని తెలపడం దుర్మార్గమైన చర్య అని ఇలాంటి ఆసుపత్రులపై ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరిపితగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స జరపవలసిన బాధ్యత ఉన్నదని బాధ్యత విస్మరించిన ఎడల అట్టి ఆసుపత్రి లైసెన్స్ రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులను ప్రజలు మరొక దైవంగా భావిస్తారని వాళ్ళు రాక్షసులుగా మారకూడదని భావిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. తప్పుడు ధృవ పత్రాలతో ఎంబిబిఎస్ డాక్టర్లుగా చలామణి అవుతున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. విపరీతమైన ఫీజులతో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల వారు ప్రజలను బాధపెడుతున్నారని అవసరం లేని పరీక్షలు చేయించుకోమంటు తమ ఇష్టాను సారంగా వ్యవహరించే వైద్యులపై వైద్య ఆరోగ్య శాఖ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తు వైద్య శాస్త్రానికే కళంకం తెస్తున్న వారిని గుర్తించి కఠిన శిక్ష విధించాలన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తు, మానవ హక్కులను కాలరాస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏ.ఎస్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు 50 శాతం మంత్రి పదవులు ఇవ్వాలి

**తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఏ.రాజేశ్వర్ యాదవ్.**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు రాష్ట్ర కేబినెట్ లో 50 శాతం మంత్రి పదవులు కూడా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ.రాజేశ్వర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్లో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ఈ విషయంపై కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి కేసి.వేణుగోపాల్ కి, సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞాపన పత్రాలు పంపించామని రాజేశ్వర్ యాదవ్ తెలిపారు. అదే విధంగా త్వరలో ఖాళీ అవ్వబోయే ఎమ్మెల్సీ, రాజ్యసభలలో బీసీలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో కూడా 50 శాతం బీసీలను నియమించాలని రాజేశ్వర్ యాదవ్ కోరారు. బీసీని ఉప ముఖ్యమంత్రిగా నియమించే వరకు విడతల వారిగా ఆందోళనలు, నిరసనలు విజ్ఞాపనలు,ఇంద్ర పార్క్ ధర్నా చౌక్, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రవి కుమార్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి వూసల సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి సాయి వర్ధన్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే డివిజన్లో పర్యటన-కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో రెడ్డి కాలనీ నందు జిహెచ్ఎంసి శానిటేషన్, జలమండలి, ఎలక్ట్రికల్ అధికారులతో కలిసి పర్యటించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి . శానిటేషన్ వర్కర్స్ బయోమెట్రిక్ అటెండెన్స్ ఆకస్మికంగా పరిశీలించి శానిటేషన్ మరియు కాలనీలో ఇంటర్నల్ రోడ్స్ క్లీనింగ్ సరిగ్గా చేయాలని ఆదేశాలు చేశారు. కాలనీ ప్రధాన రహదారి నందు వద్ద ఉన్న పూడ్చుకు పోయే విధంగా ఉన్న మట్టి కుప్పలను చెత్తను తొలగించడం, ఎండిపోయిన చెట్ల కొమ్మలను తీసివేయడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను చెత్తా చెదారాన్ని శానిటేషన్ వర్కర్స్ తో తొలగించి శుభ్రం చేయించారు. డ్రైనేజ్ లైన్లు, నీటి సమస్య, వీధి దీపాలు, కరెంటు స్తంభాలు, కరెంటు లైన్లు సమస్యల పై రెడ్డి కాలనీ వాసులతో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ వెంకటేష్, జవాన్ నరసింహ, ఎస్.ఎఫ్.ఏ సురేష్, శరత్, కాలనీవాసులు మోహన్ రెడ్డి, సమరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, అంబయ్య, హరీష్ రెడ్డి, సూరి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, రాంపురం శ్రీనివాస్, సాయికుమార్, బబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ బాప్టిస్ట్ చర్చ్ లేన్లు వాటర్ పైప్లైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, నాగులు యాదవ్, బిక్షపతి యాదవ్, లక్ష్మణ్ గౌడ్, టెంట్ హౌస్ సీను, శ్రీధర్ గౌడ్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ ,భాస్కర్, బలవంత రాజ్, ఆకారం శ్రీనివాస్, గోరఖ్నాథ్, జావిద్ ఖాన్, మచందర్, తదితరులు పాల్గొన్నారు.ముషీరాబాద్ మేజర్ న్యూస్



# పూర్ణ సుధ 'కొలచన'



ముషీరాబాద్/రవీంద్ర భారతి ,మేజర్న్యూస్ : శ్రీసుధ కొలచన రచన 'పూర్ణసుధ' బాలల కోసం కవిత్వం రాశారు.70కవితలు ఈ పుస్తకంలో ఉన్నాయి. పండుగలు, దేవుళ్ళు, చెట్టు,సీతాకోక చిలుక, పల్లె...తదితర అంశాలపై చిన్నారులకు అర్ధమయ్యేలా మినీ కవితలు రాసారు శ్రీసుధ .చదువే నీకు తోడు,భయాన్ని ఇక వీడు అంటూ విద్యార్థులకు ధైర్యం చెబుతున్నారు.మావి చెట్టుకు కట్టనా ఉయ్యాల /రావి చెట్టుకు కట్టనా ఉయ్యాలా అంటూ అట్లతద్ది గూర్చి చెప్పారు.

తల్లిని ప్రేమించాలి, తండ్రిని ప్రేమించాలంటుంది కవయిత్రి.కురవాలి మురిపాల వాన/కరగాలి భేషజాలు లోన అని బాలలను వానలో తడిపేస్తుంది.హైలెస్సో హైలెస్సా.. అలలపై పడవసాగిపోవాల/గంగమ్మతల్లి సల్లగా సూడాల –అంటూ అలలపై పడవ ప్రయాణాన్ని ఆమె వివరించారు.మానస వీణతంత్రి మా అమ్మ ముక్కుపుడక అనడం కవయిత్రి కవితాచమత్కారానికి మచ్చుతునక!అమ్మ ఆవు ఇల్లు ఈగ కమ్మనైన తెలుగు పదాలు గుమ్మపాలవంటివి మమకారం పంచిపెట్టేపీచుమిఠాయిలాంటివి...!!బాలల కోసం విలువైన కవిత్వం రాసారు ఇది జ్ఞాన సుధ...పూర్ణసుధ!!

# నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్:ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న టీమ్స్ హాస్పిటల్స్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులచే కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ దాదాపు 26 అంతస్థులతో నిర్మాణం జరుగుతుంది అని తెలిపారు. హాస్పిటల్ స్థల పరిసరాల్లో ప్రస్తుత భావితరాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు నందు స్థలాలు దొరకడం కష్టంగా భావించి మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ని ఒప్పించి పోలీస్ స్టేషన్,చిల్డ్రన్ పార్క్,సబ్ స్టేషన్,వాటర్ ట్యాంక్ మరియు ఒక అద్భుతమైన కమ్యూనిటి హాల్ కూడా నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. గుడి మరియు మసీదు కూడా నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. హాస్పిటల్స్ వచ్చే వారు సేదతిరడానికి ప్రక్కనే అయిదు అంతస్థుల భవనం కూడా నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రస్తుతం 2 స్లాబుల నిర్మాణం జరిగింది అని తెలిపారు.ప్రతి 25 నుంచి 30 రోజులకు ఒకసారి ఒక్కో స్లాబ్ నిర్మాణం జరుగుతుంది అని తెలిపారు.నాణ్యత ప్రమాణాలు మరియు తగిన భద్రత చర్యలు పాటిస్తూ పనులు చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రామకృష్ణ మరియు అధికారులు సుభాష్,రాజు,ఆశాజ్యోతి,పద్మాకర్,భాస్కర్ రెడ్డి,సంతోష్,కుమార్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జలగం వెంగళరావు పార్కు అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## -జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి)జలగం వెంగళరావు పార్కు లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ జలగం వెంగళరావు పార్కు అభివృద్ధి పనులను అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పార్క్ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్ లోని చెరువు ను పరిశీలించారు. చెరువు సుందరీకరణ చేయాలని, అంతేకాకుండా చెరువును పరిశుభ్రంగా చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్ లో యోగా సెంటర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.సందర్శకులు సేదతీరేందుకు పార్క్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.కమిషనర్ వెంట యు బి డి అడిషనల్ కమిషనర్ వి కృష్ణ, జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రె, చీఫ్ ఎంటమాలజి డా.రాంబాబు, యు బి ది జాయింట్ డైరెక్టర్ సునంద తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మదర్ తెరిసా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ గృహకల్ప కాలనీ వాస్తవ్యులు మదర్ తెరిసా వెల్ఫేర్ అసోసియేషన్, వివిధ సంఘ నాయకులు బుధవారం కలిసి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి రాతపూర్వకంగా రాసి అక్రమ కట్టడాల నిర్మిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాచుపల్లి మండలం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప కాలనీ డివిజన్ 33 లో బ్లాక్ నెంబర్ 90, 100, 101, గల నెంబర్ బ్లాక్ ల దగ్గర ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 191లో గతంలో ఎటువంటి నిర్మాణము, కరెంట్ బిల్లు, వాటర్ బిల్లు టాక్సీ ఏవీ లేకుండా ఖాళీ స్థలం ప్రభుత్వ సర్వే నెంబర్ 84లో దొంగ డాక్యుమెంట్లు సృష్టించి 191 సర్వే నెంబర్లు అక్రమంగా భవనం కట్టడం జరిగింది. గతంలో అనేక పర్యాయాలు రెవెన్యూ అధికారులకు విన్నవించిన వారు స్పందించి రెండు మూడు పర్యాయలు ఉన్నటువంటి చిన్నపాటి కట్టడాలను అధికారులను కూలగొట్టించారు. తర్వాత కోర్టులో ఉన్న చట్టాలను ఆసరాగా చేసుకొని జీవో నెంబర్ 58, 59 అప్లికేషన్ పెట్టుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జి+2 పరిమిషన్ తీసుకుని ఎటువంటి నియమ నిబంధనలు కనీసం ఒక టూ వీలర్ పార్కింగ్ పెట్టడానికి కూడా స్థలం లేకుండా రోడ్డుకు రెండు వైపులా ఆక్రమించుకొని గ్రౌండ్ ఫ్లోర్లో 6 సీటర్లు, ఫస్ట్ ఫ్లోర్లో ఆరు షెటర్లు కమర్షియల్ గా నిర్మించుకొని మునిసిపల్ చట్టాలను తుంగలో తొక్కి జి+5 అంతస్తుల భవనం నిర్మాణం కొనసాగిస్తున్న సందర్భంలో గత 12 సంవత్సరాల క్రితం మదర్ తెరిసా వెల్ఫేర్ అసోసియేషన్ వారు రాజీవ్ గృహకల్ప కాలనీ వాస్తవ్యులకు ప్రజల అవసరం కోసం మూడు టన్నుల ఇనప రాడుతో దాదావు 5 లక్షల రూపాయలతో బస్టాప్ సెంటర్ నిర్మిస్తే షట్టర్లకు అడ్డు వస్తుందని రాత్రికి రాత్రి దొంగతనంగా తొలగించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న కాలనీ వాస్తవ్యులు 27 సెప్టెంబర్ నెలలో సంబంధిత మున్సిపల్ అధికారులకు రాతపూర్వకముగా కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకోలేదు. 11 అక్టోబర్ నాడు మరొకసారి మున్సిపల్ అధికారులను కలిసి విన్నవించిన ఫలితం శూన్యం. దానిపైన అనేకసార్లు కాలనీ వాస్తవ్యులు మదర్ తెరిసా వెల్ఫేర్ అసోసియేషన్ వారు వివిధ పార్టీల నాయకులు, అక్రమణా భవన నిర్మాణం పైన దొంగతనంగా బస్టాప్ తొలగించినందుకు గాను, అతనిపై చట్టంతే చర్య తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి అలాగే బాచుపల్లి సిఐ కి కంప్లైంట్ ఇచ్చిన ఇంతవరకు స్పందన లేదని అన్నారు.. కమిషనర్ సానుకూలంగా స్పందించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది టీపీఎస్ ప్రశాంతిని చేరవాణి ద్వారా అట్టి భవనాన్ని రేపు సీజ్ చేయవలసిందిగా హుకుమ్ జారీ చేయడం జరిగింది. ఈ సమస్యల పైన రెండు లేక మూడు రోజుల్లో స్పందించకుంటే ప్రజలను అనేకం చేసి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఛాంబర్ ని ముట్టడించి, ధర్నాన్ని రాస్తారోకో చేస్తామని కమిషన్ ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రనాయక్, కొదమగుండ్ల అమృతయ్య, మదర్ తెరిసా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ అంకం సతీష్, చిన్న నరసింహులు యాదేశ్, చందు, అత్తిలి వెంకటేష్ బాలకృష్ణ, కాలనీ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.


# కింగ్ కోఠి ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ అనుదీప్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరిండెంట్ ,ఆర్ ఎం ఓ డాక్టర్ రాజేంద్రనాథ్ , డాక్టర్ సాధనలు కలెక్టర్ కు సాదర ఆహ్వానం పలికారు. అనంతరం కలెక్టర్ ఆసుపత్రిని పరిపూర్ణంగా తనిఖీ చేసి అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. ప్రత్యేకంగా డయాలసిస్, ఎం సి హెచ్ విభాగాలను తనిఖీ చేశారు. ఈ విభాగాల్లో అందుతున్న సేవలు గురించి పలువురు మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఇంకా సేవలను మెరుగుపరచాలని, పేదలకు మరింతగా ఆసుపత్రిని అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రస్తుతం అందుతున్న సేవలపై తన సంతృప్తిని వెలుబుచ్చిన కలెక్టర్ ,మరో మారు వచ్చినప్పుడు అందరి డాక్టర్లతో మాట్లాడుతానని తెలిపారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను అందిస్తున్న మహావీర్ కృత్రిమ అవయవాల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అందిస్తున్న సేవలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ డాక్టర్ సునీత, ఎం సి హెచ్ వార్డ్ హెచ్ ఓ డి డాక్టర్ జలజ, జిల్లా, మండల ప్రభుత్వ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ శ్రీనివాసరావు బదలీ

## తాత్కాలిక తహసీల్దార్ గా రాజేంద్రనగర్ ఆర్డీవో మల్లయ్యకు అదనపు బాధ్యతలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నూతన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో అధికారుల బదిలీల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. శేరిలింగంపల్లి మండలం డివ్యూటీ కలెక్టర్, తహసీల్దార్ శ్రీనివాసరావు బదిలీ అయ్యారు.ఆయనకు ఇంకా పోస్టింగ్ కేటాయించలేదు. ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. తాత్కాలికంగా మరో అధికారిని నియమించే వరకు రాజేంద్రనగర్ ఆర్డీవో మల్లయ్యకు అదనవు బాధ్యతలు అందించారు. త్వరలో కొత్త తహసీల్దార్ నియామకం చేయనున్నట్లు భావిస్తున్నారు. శ్రీనివాసరావు జులై నెలాఖరున బాధ్యతలు స్వీకరించారు. సుదీర్ఘ కాలం ఇక్కడ పని చేసిన తహసీల్దార్ ఎం.వంశీమోహన్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యూఎల్సీ విభాగానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సిరిసిల్ల ఆర్డీవోగా పని చేస్తున్న శ్రీనివాసరావును శేరిలింగంపల్లి మండలానికి నియమించారు. కొద్దినెలలకే బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. కొన్నేళ్లుగా ధరణిలో అక్రమంగా భూ బదలాయింపులు, 59 జీవో కింద నిబంధనలకు విరుద్ధంగా జరిగిన వ్యవహారాలపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించిన క్రమంలో బదిలీ చేసినట్లు భావిస్తున్నారు.



రాచకొండ సిపి గా నియమితులైన సుధీర్ బాబు గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బుధవారం బంజారహిల్స్‌లోని నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగర నూతన పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తన శక్తి,సామర్థ్యాలమీద ఎంతో నమ్మకం ఉంచి,తన ను నగర పోలీస్ కమీషనర్‌గా నియమించినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ నగరం నేడు మహా మెట్రోపాలిటన్ సిటీ విశ్వ నగరంగా రూపుదిద్దుకుంటున్న ఈ నగరంలో మనకు ఎన్నో సవాళ్ళు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలుగాని, ట్రాఫిక్ సమస్య,గ్యాంబ్లింగ్,డ్రగ్స్‌లాంటివి సమాజానికి ఎంతో హానిచేసే కార్యక్రమాలన్నారు. వీటిని నిర్మూలించేందుకు నగరంలోని సిటీ పోలీస్ అధికారులు,మీడియా మిత్రులందరు తనకు పూర్తిగా సహకరించాలన్నారు. మీడియా మిత్రులు మీ వంతు సహకారంగా ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చేందుకు తోడ్పాడాలని, మన మందరం ప్రిన్సిపల్ రిలేషన్‌షిప్‌తో ముందుకు సాగుదామన్నారు. ప్రధానంగా మెట్రోపాలిటన్ నగరంలో మూడు ఛాలెంజెస్ ఉంటాయయని,వాటిలో ఒకట క్విక్ రెస్పాన్స్, ఏ సంఘటనా జరిగినా శాంతి భద్రతులు,ఏదైనా కాని అతి తక్కువ సమయంలో సంఘటన స్థలానికి చేరుకోవడంలో అక్కడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చినప్పుడే మనం క్విక్ రిస్పాన్స్‌ను ఇచ్చిన వాళ్ళం అవుతామన్నారు. ప్రభుత్వంకూడా పోలీస్ శాఖకు ఎన్నో విధాలుగా సహకరిస్తుందని, టెక్నాలజీపరంగా,వాహనాలు అన్ని సమకూరుస్తున్నామని, వాటిని ఉపయోగించుకుంటూ ప్రజలకు మేమున్నామంటూ తగిన భరోసా కల్పించాలన్నారు. నగరంలో జరిగే చిన్న చిన్న సమస్యలు ఈవ్ టీజింగ్,ర్యాగింగ్‌లో వీటిని షీ టీమ్స్‌ద్వారా అరికట్టేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు తెలంగాణ రాష్ట్రంను,హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహిత నగరంగా మార్చడానికి తగిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, హైదరాబాద్ నగరంకు 450సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగి ఉన్న నగరమని,ఈ నగరంలో అన్ని రకాల ప్రజలు కల్సిమెల్సి జీవిస్తున్నారనే మంచి పేరు ఉందన్నారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరం చారితాత్మక వైభవాన్ని,అభివృద్ధితోపాటు పోలిసింగ్‌ను ముందుకు తీసుకుపోవడానికి, ప్రస్తుతం యువశక్తిని నాశనం చేసే డ్రగ్స్‌లాంటి వాటిని పూర్తిగా నిర్మూలించడానికి డ్రగ్ ఫ్రీ సిటీగా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. హైదరాబాద్ నగరానికి పక్కనేగల రాచకొండ,సైబరాబాద్ కమీషనరేట్‌ల సమన్వయంతో ముందుకు వెళ్ళుతామని, నగరంలో బేసిక్ పోలిసింగ్‌ను అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చడానికి తనవంతు ప్రయత్నిస్తానన్నారు. ఈ డ్రగ్ ఆనేది సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని,ఈ సమస్య అన్ని వర్గాల ప్రజలను పటిపీడిస్తుందన, డ్రగ్ ముఠాలు ,డ్రగ్‌ను ప్రొత్సహించేవాళ్లు దయచేసి,ప్యాకప్ అని తెలిపినారు,లీవ్ ఆవర్ ద సిటీ అండ్ స్టేట్ అని కూడా తెలిపినారన్నారు. డ్రగ్స్ ఎక్కువగా వాడే ప్రదేశాలు అయిన పబ్స్,బార్ అండ్ రెస్టారెంట్స్,ఫామ్ హౌస్,తర్వాత తన దృష్టిలోకి వచ్చింది సినీ పరిశ్రమలోకూడ విచ్చలవిడిగా డ్రగ్స్ వాడకందారులు ఎక్కువగా ఉన్నట్లు తెలిసిందన్నారు. డ్రగ్స్ విషయంలో ఉక్కు పాదం మోపి,కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు,త్వరలో సినీ ఇండస్ట్రీ పెద్దలతో డ్రగ్స్ విషయమైన ప్రత్యేకంగా సమావేశం అవుతామని,సినీ వర్గాలవారు డ్రగ్స్‌ని ప్రొత్సహిస్తూ పార్టీలు చేసుకుంటున్నారని,డిమాండ్ ఉంటే సప్లయ్ ఉంటుందని,డ్రగ్స్‌కు డిమాండ్ లేకపోతే, సప్లయ్ జరగదని,ఇప్పటికైనా సినీ వర్గాలవారు,పబ్ యాజమాన్యాలు ఇతరులందరు ప్రత్యేకంగా సమావేశం అయిన డ్రగ్స్‌ను అరికట్టడానికి నడుంబిగించాలని ఆయన కోరారు. సమాజంలో ప్రతి వర్గంలో మంచివారు,చెడ్డవారు ఉంటారని,ఆ చెడ్డవారికే తాము హెచ్చరిస్తున్నట్లు,ఈ మధ్యన ఫ్రెండ్లీ పోలీస్ ఆనేది ఒక రకంగా ఆవహేళనకు గురిఅయిందని,అందుకు కారణం పోలీస్‌వారు తెలియక అందరితో ఫ్రెండ్లీగా ఉండడంవల్ల అవహేళనకు గురిఅయ్యే భావన ।ప్రజల్లో ఏర్పడిందని,మేము చట్టాన్ని గౌరవించే వాళ్ళతో చాలా స్నేహ పూర్వకంగా ఉంటామని, వారి సహాయ సహకారాలుకూడ తీసుకుంటామని,వారితోకల్సి ముందుకు వెళ్ళుతామన్నారు. ఏవరైతే చట్టాన్ని ఉల్లంఘిస్తారో,వారిపై కఠినంగా వ్యవహారిస్తామని,ఈ విషయంలో ఏలాంటికి మినహాయింపులు ఉండవని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్,స్పెషల్ బ్రాంచ్ అదనపు కమీషనర్ పి.విశ్వప్రసాద్,జాయింట్ సి.పి. అడ్మిన్ జె. పరిమళ హనా నూతన్,జాయింట్ సి.పి.గజారావు భూపాల్,వెస్ట్ జోన్ డి.సి.పి. జోయెల్ డేవిస్,డి.సి.పి. సిట్ టి. రాధేష్ మురళిలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని హెచ్.ఐ.సి.సి.లో ఘనంగా ప్రారంభం అయిన బయో-అగ్రి పరిశ్రమ 3వ ఏడిషన్

-ఉత్పత్తిదారులు నేల ఆరోగ్యంపై అధిక దృష్టిని పెట్టాలి-డి.జి. డా.సాగర్ హనుమాన్ సింగ్ -భారతదేశం వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయాన్ని స్వీకరించింది- డా. ఎస్.కె. మల్హోత్రా



హైదరాబాద్,మేజర్‌న్యూస్ఃభూమిని మొక్కడం ఎంతో శుభసూచకంగా భావించే భారతదేశంలో మనం జీవిస్తున్నామని, కబడ్డీలాంటి క్రీడ అయినా,రంగస్థలంపై ప్రదర్శించే కళాకారుడు అయినా, పంటలు పండించే రైతు అయినా,భూమిని తాకడం,మొక్కడం యుగ ,యుగాల సాంప్రదాయంఅని,ఇది మన దేశంలో అనాదిగా వస్తున్న ఆచారమని ఎన్.ఐ.పి.హెచ్.ఎం. డైరెక్టర్ జనరల్ డా. సాగర్ హనుమాన్ సింగ్ పేర్కొన్నారు. బుధవారం మాదాపూర్‌లోని హెచ్.ఐ.సి.సి.లో రెండు రోజులపాటు జరిగే బయో– అగ్రి2033 సదస్సు ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేల మనకు చాలా లాభాన్ని ఇస్తుందని,ఆహార పిరమిడ్‌లో మనం మట్టితో ప్రారంభించామని, పెరుగుతున్న జనాభాకు ఆహారం ఇవ్వాలనే ఒత్తిడివల్ల గత 70ఏళ్లుగా రసాయనికి ఏరువులతో మట్టిని దుర్వినియోగం చేస్తున్నామని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. ఇది దాన శక్తి తేజం,సంతానోత్పత్తిని కోల్పోయిందని, ఇక్కడే నేల పునరుత్పత్తి ఉద్భవించిందని,నేల ఆరోగ్యం క్షీణించడంపై నిఘా ఉంచాలని, భారత ప్రభుత్వ పథకాలు నేల ఆరోగ్యంపై,మొక్కల ఆరోగ్యం,మానవ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని సారిస్తుందన్నారు. నేల దాని అసలు ఆనందకరమైన స్థితిని తిరిగి పొందడంలో సహాయ పడాలని, రసాయనాలు,సాంకేతికతను ఉపయోగించకుండా స్థానిక వనరులను ఉపయోగించి బయో ఏరువులును ఏలా ఉత్పత్తి చేయాలో ఎన్.ఐ.పి.హెచ్.ఎం. రైతులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తుందన్నారు. బి.ఐ.పి.ఏ.వంటి సంఘాలు తప్పని సరిగ్గా మోసపూరిత వ్యాపార సంస్థలపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఈప్లై-బై-నైట్



ఆపరేటర్లు అందించే చౌక ధర కంటే నాణ్యతపై ఏక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ పరీక్షల్లో చాలా ముఖ్యమైన జీవ ఉత్పత్తులు,బయో–పురుగు మందులు ప్రమాణాలకు అనుగుణంగా లేవని,తాము కనుగొనినట్లు,చాలా ఉత్పత్తుల్లో రసాయన పురుగు మందులు ఉన్నాయని డా. హనుమాన్ సింగ్ తెలిపారు. ఇండియా కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్–డైరెక్టరేట్ ఆఫ్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ ఇన్ అగ్రికల్చర్ ప్రాజెక్టు డైరెక్టర్ డా. ఎస్.కె. మల్హోత్రా ప్రసంగిస్తూ వాతావరణ–స్మార్ట్ అగ్రికల్చర్‌లో జి–20 దేశాలతో పోలిస్తే అబ్జర్వర్స్ రిసెర్చ్ ఫౌండేషన్ భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలిపిందని,వాతావరణ మార్పు–సంబంధిత సమస్యల కారణంగా కొన్ని సవాళ్లు ఉన్నప్పటికి మన ఉత్పత్తి స్థాయిలు పెరిగాయని ఆయన చెప్పారు. దేశం వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయాన్ని అవలంభించిందని,భారతదేశం ఇప్పుడు ప్రకృతి అనుకూల వ్యవసాయాన్ని తిరిగి తీసుకురావాలని, కరోనా మహామ్మారి మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పిందని,పంట,నేల,మానవ ఆరోగ్యాన్ని ఏకకాలంలో ప్రొత్సహించే సహజ–సానుకూల ఆహార వ్యవస్థలను మనం ఇప్పుడు పెంచవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మైక్రోబియల్ బయో స్టిమ్యూలెంట్‌లను ఇప్పుడు నమోదు చేసుకునేందుకు గొప్ప అవకాశం లభించడం ఎంతో శుభ పరిణామని,భారతదేశంలో కొత్త గెజిట్ నోటిఫికేషన్ మార్గదర్శకాల ప్రకారం ఇప్పుడు అది సాధ్యపడుతుందన్నారు. 2047నాటికి భారతదేశం స్వాతంత్ర్యం పొంది 100 సంవత్సరాలు అవుతుందని, అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆహార వ్యవస్థకు ప్రపంచ పవర్‌హౌస్‌గా మారడానికి ఏజెండాను నిర్దేశిస్తుందన్నారు. ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డా. ప్రవీణ్‌రావు మాట్లాడుతూ నేల ఆరోగ్యం,దాని ప్రాముఖ్యత గురించి వివరిస్తూ మనం 5సి(ఆంగ్ల అక్షరం)లను మర్చిపోయామని,మొదటి సి ఆనేది సామర్థ్యం,మట్టికి ఏలాంటి ఉత్పత్తి సామర్థ్యం ఉందో తెలియక సాగుచేస్తున్నామన్నారు.

# వైద్య పరీక్షలకువచ్చే రోగులకు సంబంధిత ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవైద్య సేవలకోసం ప్రభుత్వ ఆసుపత్రికివచ్చే రోగులకు అక్కడి ఆసుపత్రిలోనే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అలా కాకుండా వైద్య పరీక్షలకోసం రోగులను ఇతర ఆసుపత్రికి వెళ్ళకుండా అన్ని సౌకర్యాలు కల్పించుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం నగరంలోని కింగ్‌కోఠిలోగల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా సందర్శించి, అక్కడనున్న మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి, అక్కడనున్న అన్ని విభాగాలను కలెక్టర్ ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలపై డాక్టర్లను అడిగితెలుసుకున్నారు. సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని,తల్లిబిడ్డలకు ఏలాంటి ఇన్‌ఫెక్షన్లు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని,ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి. ఎస్.ఎన్,సి.యు.లకోసం వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన వసతులపై రోగులను అడిగినప్పుడు రోగులు ఇక్కడ భోజనం చాలా బాగుందని,ఆసుపత్రిలో ఉన్న వికలాంగులకు అవయవాలను తయారుచేసే లింబ్ ఫిట్మెంట్ ప్రాజెక్టును సందర్శించి, అక్కడ జరుగుతున్న పనుల గురించి,వారు తయారు చేస్తున్న కృత్రిమ అవయవాల గురించి భగవాన్ మహవీర్ ట్రస్ట్ సభ్యులు పి.సి. పరేక్‌ను అడిగితెలుసుకున్నారు. వారికి ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఆసుపత్రిలోని భగవాన్ మహవీర్ డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి,రోగులకు వారు అందిస్తున్న సేవలను ట్రస్ట్ సభ్యులైన గౌతమ్ జైన్,ఇంద్రజైన్‌లను అడిగితెలుసుకున్నారు. ఈ కేంద్రంలో రోగులకు తక్కువ ఖర్చుతో డయాలసిస్ చేస్తున్నందుకు వారిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. డయాలసిస్ కేంద్రంలోని వైద్య సేవలు,రోగులకు ఏలా అందుతున్నాయని ట్రస్ట్ సభ్యులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. డా.వెంకటి,డి.సి.హెచ్.ఎస్. డా. సునీత,ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్రనాథ్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో సూర్యప్రకాష్,నాంపల్లి మండల తహసిల్దార్ ప్రేమ్‌కుమార్‌తోపాటు పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఏన్నికల మేనిఫోస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిగా అమలు చేస్తోంది-కాంగ్రెస్ పార్టీ నేత ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ ఏన్నికల ప్రచారంలో మేనిఫోస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేదిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి ప్రధాన లక్ష్యంగా చేసుకుని,ఆ పథకాలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారని కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ అన్నారు. బుధవారం కార్వాన్ అమ్లాపూర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్ బిన్ ఆల్ హాజ్రీ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పాలనలో అవినీతి,లంచగొండితనంలో నిండిపోయిందని,వాటిని పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ళ బి.ఆర్.ఎస్. పాలనలో రాష్ట్రం సుమారు ఆరు లక్షల కోట్ల అప్పులపాలు అయిందని,ఈ అప్పులను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని,రాష్ట్రం అప్పులపాలు కావడానికి గల కారణాలనుకూడ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక నిఘాను కేంద్రీకరించారన్నారు. రాష్ట్ర ప్రజలు బి.ఆర్.ఎస్. అవినీతి,లంచగొండి పాలనను పూర్తిగా అడ్డుకట్టవేసేందుకే,కాంగ్రెస్ పార్టీకి ఏన్నికల్లో పూర్తిస్థాయిలో మెజారిటీని ఇచ్చారని,అందుకు రాష్ట్ర ప్రజలకు తాను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నెలకున్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడుతుందని,రాష్ట్ర ప్రజలందరు కాంగ్రెస్‌పార్టీకి పూర్తిగా అండగా నిలిచి,రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. కార్వాన్ నియోజకవర్గంకు చెందిన అన్ని వర్గాల ప్రజలు తనకు ఏన్నికల్లో భారీ సంఖ్యలో ఓటువేసినందుకు తాను స్థానిక ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని,తాను ఏన్నికల్లో ఓడిపోయినప్పటికి, స్థానిక ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలపై తాను ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు.

# దొరల పాలన పోయి, పటేళ్ళ పాలన వచ్చినట్లు కావద్దు...

## -కాంగ్రెస్ ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ సూచన -ప్రజాస్వామ్య పాలన, సామాజిక న్యాయం అమలు జరగాలి




సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఇటివల జరిగిన ఎన్నికల్లో ఫలితాలు నియంతృావత్వం,అహంకారం, కుటుంబపాలన నుండి విముక్తి కోసమే బి.అర్.ఎస్ ను ప్రజలు ఓడించారు అని , తెలంగాణ ప్రజలు ఆకలినైన భరిస్తారు కానీ ఆత్మగౌరవం మీద దెబ్బ కొడతామంటే సహించరు అని మంద కృాఎష్ణ మాదిగ అన్నారు. బి.అర్.ఎస్ ప్రభుత్వానికి ఉన్న అవలక్షణాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాకుండా చూసుకోవాలి అని అయన నూతనంగా ఎన్నికైన ప్రభుత్వానికి సూచించారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో అభయ హస్తంలో మొదటి చాప్టర్ లో పేర్కొన్నట్లుగా ప్రజాస్వామిక పరిపాలన అందించాలి. నియంతృావత్వ లక్షణాలు రాకుండా చూసుకోవాలి. కేసీఆర్ ప్రశ్నించే వారిని శత్రువులుగా చూసి అణచివేయాలని చూసాడనీ అందులో భాగంగానే తనను, రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కోదండరామ్ లను జైలులో పెట్టాడని ఇది నియంతృావత్వం,అప్రజాస్వామికం అని అన్నారు.ప్రజలు కెసీఆర్ నియంతృావత్వ చర్యలు సహించలేకపోయారని ,అందువల్ల నే రేవంత్ రెడ్డి నేతత్వంలోని ప్రభుత్వం ప్రశ్నించే వారిని శత్రువులుగా చూడకూడదన్నారు.ప్రజల పక్షాన వస్తున్న ప్రశ్నలను ప్రజాస్వామిక స్ఫూర్తితో అర్థం చేసుకోవాలని ,ప్రజాస్వామిక తెలంగాణ కోసం, సామాజిక న్యాయం కోసం తల్లి తెలంగాణ వుస్తకం 2001 లోనే రాశానన్నారు.

ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం గురించి ఈ రోజు మాట్లాడుతున్న విషయాలు కావనీకేసీఆర్ పాలన దొరల పాలన. అందుకు కేసీఆర్ మంత్రివర్గం సాక్ష్యమన్నరు.దొరల పాలన వద్దనే ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రస్తుత మంత్రివర్గంలో సామాజిక న్యాయ స్ఫూర్తి కొరవడిందన్నారు. ప్రస్తుతం నియమించిన మంత్రి వర్గంలో ఏ సామాజిక వర్గానికి రెండు పదవులు ఇవ్వలేదని కానీ రెడ్డి సామాజిక వర్గం నుండి నలుగురిని ఎలా నియమిస్తారు అని ఆయన ప్రశ్నించారు . బ్రాహ్మణ, కమ్మ, వెలమ సామాజిక వర్గం నుండి ఒక్కొకరిని తీసుకున్నారని, 93% జనాబా కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లింలకు తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు.మంత్రి వర్గ నియామకంలో సామాజిక సమతుల్యత లేద ని ముస్లిం ప్రజలూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ కు ఓట్లు వేశారని సర్వేలు చెవ్తున్నాయనీ కాన ముస్లింలకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదనీ అడిగారు.ఒకవేళ కాంగ్రెస్ నుండి ముస్లింలు గెలువకపోతే ఎమ్మెల్సీ లను చేసైనా మంత్రి పదవులు ఇవ్వాలన్నారు.తాను ప్రధానంగా ఈ సూచనలు అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విగ్యాప్తి చేస్తున్నాని వాటిని సహృా ఎదయం తో స్వీకరించాలని కోరారు.

ఊప్రజాస్వామిక స్పూర్తితో పాలన అందినంత కాలం, సామాజిక న్యాయాన్ని గుర్తించినంత కాలం మా మద్దతు ఉంటుంది.ఊకానీ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే మా నుండి ప్రశ్నలు విమర్శలు,నిరసనలు ఉద్యమాలు, పోరాటాలు వుంటాయి.ఊ కానీ ఆ పరిస్థితి రావద్దని కోరుకుంటున్నాం. అది రేవంత్ రెడ్డి గారి మీదనే ఆధారపడి ఉంది.ఊ అలాగే ప్రభుత్వానికి కొన్ని సూచనలు.ఊ బడ్జెట్ తో సంబంధం లేని, ఒక రూపాయి బారం పడని, హామీలను తక్షణమే అమలు చేయాలి..

# బద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌తో ప్రీమియం బి-స్కూల్‌ను పొందిన హైదరాబాద్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉన్నత స్థాయి మేనేజ్‌మెంట్ విద్యతో కూడిన ప్రవీణులైన నిపుణులను పెంపొందించే ప్రయత్నంలో, అత్యంత ప్రసిద్ధి చెందిన 73 ఏళ్ల బద్రుకా ఎడ్యుకేషనల్ సొసైటీ బుధవారం బద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ని ప్రారంభించింది. ఈ సంస్థ శ్రేష్ఠత పట్ల సొసైటీ యొక్క దీర్ఘకాల నిబద్ధతను బలపరుస్తుంది మరియు దక్షిణ భారతదేశంలో అత్యున్నత స్థాయి మేనేజ్‌మెంట్ విద్య లభ్యతలో అసమానత సమస్యను పరిష్కరించడానికి ప్రతిజ్ఞ చేస్తుంది.

నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ యొక్క టాప్ 25 ర్యాంకింగ్స్‌లో దక్షిణాది నుండి నాలుగు మేనేజ్‌మెంట్ సంస్థలు ఉన్నప్పటికీ, ఏ ఒక్కటీ తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి కాదు. హైదరాబాద్‌లో ఉన్నత విద్యకు మార్గదర్శకత్వం వహించిన వారసత్వంతో, మేము ద్వారా ఈ శూన్యతను పూరించడానికి అంకితభావంతో ఉన్నాము. మా సంస్థ హైదరాబాద్ యొక్క పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి ప్రతిభా శక్తిగా ఉపయోగపడుతుంది, ఇప్పుడు భారతీయ మరియు ప్రపంచ వ్యాపారాలకు అత్యంత డిమాండ్ ఉన్న గమ్యస్థానంగా నిలుస్తుంది అని బద్రుక ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీకిషన్ బద్రుక అన్నారు. ఏ .ఐ. సి.టి

ఆమోదించిన 2-సంవత్సరాల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (గ్రా) కోసం ప్రారంభ బ్యాచ్ ఆగస్టులో హైదరాబాద్‌లోని మేడ్చల్ జిల్లాలోని విశాలమైన 14 ఎకరాల క్యాంపస్‌లో తరగతులను ప్రారంభించనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన అడ్మిషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

బిఎస్‌ఎమ్ తమ సంబంధిత డొమైన్‌లలో రాణిస్తున్న, నైతిక విలువలను సమర్థించే మరియు స్థిరమైన పురోగతికి దోహదపడే రాబోయే తరం నిపుణులు మరియు వ్యవస్థాపకులకు ప్రోత్సాహక గ్రౌండ్‌గా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. లో మా పాఠ్యాంశాలు నేటి డైనమిక్ పరిశ్రమల డిమాండ్‌లకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. మేము మా విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించడానికి మరియు ప్రేరేపించడానికి అగ్రశ్రేణి నిపుణులతో భాగస్వామ్యం చేసుకున్నాము అని బద్రుకా జోడించారు.

ప్రఖ్యాత విద్యావేత్త, గతంలో బెన్నెట్ విశ్వవిద్యాలయం, నిట్ విశ్వవిద్యాలయం మరియు జిందాల్ విశ్వవిద్యాలయంలో విసి గా సేవలనందించటం తో పాటుగా ప్రస్తుతం స్కూల్ డీన్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ ప్రభు అగర్వాల్ మాట్లాడుతూ , లో, సాంప్రదాయ సరిహద్దులను దాటి పరివర్తనాత్మక విద్యా అనుభవాన్ని అందించాలనే మా లక్ష్యం స్పష్టంగా ఉంది:. మా పాఠ్యాంశాలు శక్తివంతమైనవి, వాస్తవ ప్రపంచ సవాళ్లను సమగ్రపరచడం తో పాటుగా అనుభవపూర్వక అభ్యాసం మరియు తాజా పరిశ్రమ పరిజ్ఞానం మిళితం చేసుకుంది . సమగ్రత మరియు దూరదృాఎష్టితో సంక్లిష్టతలను నావిగేట్ చేయగల నైపుణ్యం కలిగిన నిపుణులు మరియు నైతిక నాయకులను పెంపొందించడమే మా లక్ష్యం అని అన్నారు .బి.ఎస్.ఎం లో నీకొత్త-యుగం మల్టీడిసిప్లినరీ పాఠ్యాంశాలు అభివృాఎద్ధి చెందుతున్న పరిశ్రమ డిమాండ్‌లకు అనుగుణంగా మాడ్యూల్స్‌తో కోర్ మేనేజ్‌మెంట్ సూత్రాలను విలీనం చేస్తాయి. వీటిలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, డిజైన్ థింకింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/మెషిన్ లెర్నింగ్ మరియు సస్టైనబుల్ బిజినెస్‌లో కోర్సులు ఉన్నాయి, విద్యార్థులు సమకాలీన కార్యాలయంలో బహుముఖ నైపుణ్యా లను కలిగి ఉండేలా ఇవి ఉంటాయి. ఈ ఫౌండేషన్ కోర్సులకు అదనంగా, రెండవ సంవత్సరంలో ప్రత్యేక ట్రాక్‌లను అందిస్తుంది: ఫైనాన్స్, మార్కెటింగ్, స్ట్రాటజీ, డేటా అనలిటిక్స్ డిజిటల్ టెక్నాలజీస్, ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటివి వీటిలో వున్నాయి. ఈ కోర్సులు ప్రముఖ దేశీయ మరియు అంతర్జాతీయ అధ్యాపకులచే బోధించబడతాయి, విద్యార్థులు పరిశ్రమ మరియు విద్యారంగం నుండి పరిజ్ఞానం పొందేందుకు వీలు కల్పిస్తుంది.

# టి.ఎస్.ఏ.ఎన్.బి.డైరెక్టర్‌గా సందీప్ శాండిల్య పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ స్టేట్ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్‌గా సందీప్ శాండీల్య బుధవారం బంజారహిల్స్ రోడ్ నెం.12లోగల ఐ.సి.సి.సి. బిల్డింగ్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతన డైరెక్టర్ అక్టోబర్ నెలలో నగర పోలీస్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం పాఠకులకు తెలిసిందే.

# నవాబ్‌పేట్ బస్టాండ్‌లో సౌలతులు నిల్

## - సమస్యల వలలో నవాబ్ పేట్ ఆర్టీసీ బస్టాండ్

## -నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు ఇబ్బందులు

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్ల పరిస్థితి తయారైందని చెప్పుకోవచ్చు.కనీస వసతులు కల్పించాల్సిన సంబంధిత శాఖ అధికారులు అందులో విఫలమయ్యారని ప్రయాణికుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.వికారాబాద్ జిల్లా నవాబుపేట,బంట్వారం, ధరూర్, మొదలైన బస్టాండ్ ఆవరణలో పిచ్చి మొక్కలతో పాటు.చెత్త చెదరంతో నిండి ఉండడంతో పరిసరాల పరిశుభ్రతపై పరిశుద్ధంపై ఎంత బాగా అధికారులు చొరవ తీసుకుంటున్నారనేది దీనిని చూస్తేనే అర్థమవుతుంది. ప్రయాణికులకు కనీసం తాగునీరు లేక పోవడం ఒకవైపు అయితే మరో వైపు మహిళల అవస్థలు అయితే వర్ణతీతం.మరుగుదొడ్లు మూత్రశాలలు కూడా లేని పరిస్థితి.నిత్యం అటు శంకర్ పల్లి , ఇటు వికారాబాద్. వెళ్లే ఆయా గ్రామాల ప్రజల నుండి ఆదాయం వస్తున్న కూడా బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమవుతున్నారని వినికిడి వినిపిస్తోంది.మరుగుదొడ్ల మూత్రశాలలు ఉన్న నీటి సరఫరా లేదు.మరుగుదొడ్లకు తలుపులు కిటికీలు లేని దుస్థితి.కుక్కలు, పశువులు సంచరించడంతో పాటు బస్టాండు ప్రాంతం పిచ్చిమొక్కలు పెరిగి మొత్తం దుర్గంధం దుర్వాసనతో పక్కనే ఉన్నటువంటి పాఠశాలలో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నట్లు తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు.ప్రయాణికులు. చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే బస్టాండ్ వద్ద ఉన్న స్కూల్స్.ఉండడం వల్లవ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు.

ఆదాయం పైనే ఆశ..సౌకర్యాల కల్పన ఎక్కడ

ఆర్టీసీ అధికారులకు ఆదాయంపైన ఉన్న ధ్యాస.. సౌకర్యాల కల్పనపైన లేదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు కొన్ని ఏండ్ల క్రితం నిర్మించినా ఈ ఆర్టీసీ బస్టాండ్ పలు ప్రభుత్వాలు మారిన జిల్లాలో బస్టాండ్ల పరిస్థితి మాత్రం మారడం లేదనే చెప్పవచ్చు.పెద్దగా సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అర్థమవుతుంది.ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని. బస్టాండులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్టాండ్‌లో సదుపాయాలు కల్పించాలిః నర్సిములు

నవాబ్ పేట్ బస్టాండ్‌లో సరైన వసతులు లేవు.ఇతర ప్రాంతా లకు వెళ్లడానికి వచ్చే ప్రయాణి కులు ఇబ్బంది పడుతున్నారు. బస్టాండ్‌లో కనీ సం తాగునీటి వసతి కూడా లేదు.ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన వసతులే తప్ప కొత్తగా చేసిందేమీలేదు. ఆదాయం ఉన్నా ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు వసతులు కల్పించకపోవడం విచార కరం.ప్రజాప్రతినిధులు,అధికారులు బస్టాండ్ అభివృద్ధి, విస్తరణలో చొరవ తీసుకోవాలి.

ప్రతిపాదనలు పంపాంః బిక్షనాయక్ (వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్)ః

నవాబ్ పేట్ బంట్వారం, ధరూర్ ఆర్టీసీ బస్టాండ్లలో సౌలతుల కోసం ఉన్నత అధికారులకు ప్రతి పాదనలు పంపాం. ఉన్నతాధికార నుండి అనుమతులు వచ్చాక టెండర్ వేసి మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకువస్తామన్నారు. నిధులు మంజూరైన వెంటనే సౌకర్యాలు,పరిసరాలను పరిశుభ్రం చేయిస్తామని పేర్కొన్నారు.